సాక్షి 24|7

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు గురువారం 4-1-2018

వైద్యం ఇక్కడ.. ఉండేదెక్కడ!

- పట్టణాలు, నగరాల్లోనే వైద్యులు, ఏఎన్‌ఎంల మకాం
- జిల్లాలో 176 ఏఎన్‌ఎం పోస్టులు ఖాళీ
- పల్లె వైద్యానికి సుస్తీ




సాక్షి ప్రతినిధి, నెల్లూరు:

పిల్లల చదువు.. కుటుంబ సమస్యలు.. కారణం ఏదైనా ప్రభుత్వ వైద్యులు, ఏఎన్‌ఎంలు తాము పనిచేస్తున్న పల్లెలను వదిలేసి పట్టణాలు, నగర బాట పడుతున్నారు. వ్యక్తిగత కారణాలతో కొందరు, నగర జీవనానికి అలవాటుపడి మరికొందరు పల్లెలకు దూరంగా ఉంటున్నారు. వైద్యులు నగరాల్లో మకాం వేసి సాయంత్రం ప్రైవేట్ క్లినిక్‌లు నిర్వహిస్తూ రూ.లక్షలు గడిస్తున్నారు. రెండేళ్లుగా ఏఎన్‌ఎంలు సైతం ఇదే బాటపట్టారు. ఫలితంగా అసలే అంతంతమాత్రంగా ఉన్న పల్లె వైద్యం మంచం పట్టే దుస్థితి దాపురిస్తోంది. మరోవైపు 35 శాతానికి పైగా పోస్టులు భర్తీ కాకుండా ఉండటం ప్రధాన సమస్యగా మారింది.

వెళ్లి.. రావడమే

నగరానికి 30 నుంచి 50 కిలోమీటర్ల పరిధి.. లేదంటే బస్సు, రైళ్లు అధికంగా అందుబాటులో ఉండే మార్గాల్లోనే పనిచేయటానికి ఏఎన్‌ఎంలు ఇష్టపడుతున్నారు. దీంతో జిల్లాలోని మారుమూల నియోజకవర్గాల్లో ఏఎన్‌ఎంలు మచ్చుకైనా కనిపించని పరిస్థితి. జిల్లాలో మొత్తం 507 ఏఎన్‌ఎం పోస్టులు ఉన్నాయి. వీటిలో 7 కాంట్రాక్ట్ పోస్టులు - మిగతా 2లో.. ▶

6న సీఎం రాక



సాక్షి ప్రతినిధి, నెల్లూరు : ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు ఈనెల 6న జిల్లాకు రానున్నారు. ఐదో విడత జన్మభూమి కార్యక్రమంలో భాగంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని కోడూరుపాడులో నిర్వహించే గ్రామ సభలో ఆయన పాల్గొంటారు. ముఖ్యమంత్రి జిల్లాకు వచ్చి ఏడాదైంది. ఆయన రాక నేపథ్యంలో కలెక్టర్ రేవు ముత్యాల రాజు బుధవారం కోడూరుపాడులో పర్యటించి ఏర్పాట్లను పరిశీలించారు. శనివారం మధ్యాహ్నం 2 గంటలకు హెలికాప్టర్ ద్వారా సీఎం కోడూరుపాడు చేరుకుంటారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి పూర్తి షెడ్యూల్ విడుదల కావాల్సి ఉంది.



చిట్టి చేతులు.. గట్టి చేతలు

ఆ చిట్టి చేతులు అద్భుతాలను ఆవిష్కరించాయ్. శాస్త్రవేత్తలనూ అబ్బురపరిచాయ్. నెల్లూరు సుబేదారుపేటలోని సెయింట్ జాన్స్ పాఠశాలలో ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి బాలల వైజ్ఞానిక, గణిత, పర్యావరణ ప్రదర్శనకు విశేష స్పందన లభించింది. 11 జిల్లాలకు చెందిన విద్యార్థులు రూపొందించిన 184 నమూనాలను మూడు రోజులపాటు నిర్వహించే సైన్స్ ఎగ్జిబిషన్‌లో ప్రదర్శిస్తున్నారు.

- వివరాలు 11లో ▶

సంక్రాంతి కానుకగా కాపు రిజర్వేషన్ల అమలుకు డిమాండ్

- వెంకటగిరి వాసులను పలకరించిన ముద్రగడ



వెంకటగిరి రాజాల నివాసంలో సాయికృష్ణయాచేంద్రను కలిసిన ముద్రగడ పద్మనాభం

వెంకటగిరి: కాపు రిజర్వేషన్ల బిల్లుపై గవర్నర్ సంతకం చేసిన నేపథ్యంలో రాష్ట్రంలో సంక్రాంతి కానుకగా రిజర్వేషన్లు అమలు చేయాలని కాపు ఉద్యమ నేత, మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం కోరారు. వెంకటగిరి పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యుడు వై.కమలాకర్‌సాయి, ప్రముఖ న్యాయవాది బీరం రామదాసు అనారోగ్యంతో బాధపడుతుండటంతో వారిని ముద్రగడ పద్మనాభం బుధవారం పరామర్శించారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ కాలంలోనే కాపు, ఒంటరి కులస్తులకు రిజర్వేషన్లు అమలయ్యాయని గుర్తు చేశారు. వాటిని పునరుద్ధరించమని మాత్రమే తాము కోరుతున్నట్లు తెలిపారు. కేంద్రంలో అమలు చేయాలంటే రాష్ట్రపతి సంతకం అవసరమని, రాష్ట్రంలో గవర్నర్ అనుమతితో కాపు రిజర్వేషన్లు అమలు చేయవచ్చని న్యాయకోవిదులు చెబుతున్నారని తెలియజేశారు. అనంతరం రాజా కుటుంబీకులు డాక్టర్ వీబీ సాయికృష్ణ యాచేంద్రను ముద్రగడ పద్మనాభం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన వెంట కాపు సంఘం నాయకులు ఉన్నారు.

సోమశిలలో 38.820 టీఎంసీల నీరు

సోమశిల: సోమశిల జలాశయంలో బుధవారం సాయంత్రానికి 38.820 టీఎంసీల నీరు నిల్వ ఉంది. జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి 426 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం వచ్చి చేరుతోంది. జలాశయం నుంచి డెల్టాకు 2,300, ఉత్తర కాలువకు 450, దక్షిణ కాలువకు 450 వంతున నీటిని విడుదల చేస్తున్నారు. జలాశయంలో 93.632 మీటర్ల మట్టం నమోదైంది. సగటున 108 క్యూసెక్కుల నీరు ఆవిరి రూపంలో వృథా అవుతోంది.

కండలేరులో 16,770 టీఎంసీలు

రాపూరు: కండలేరు జలాశయంలో బుధవారానికి 16.770 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు జలాశయం ఈఈ కృష్ణకుమార్ తెలిపారు. సాగు, తాగు నీటికి సత్యసాయిగంగ కాలువ ద్వారా 2000 క్యూసెక్కులు, పిన్నేరువాగుకు 150 క్యూసెక్కులు, మొదటి బ్రాంచ్ కాలువకు 50 క్యూసెక్కులు, లో లెవల్ స్లూయీస్కు 170 క్యూసెక్కులు, ఎడమ కాలువకు 120 క్యూసెక్కుల వంతున నీరు విడుదల చేస్తున్నట్లు ఆయన వివరించారు.

శిశువును బలిగొన్న డాక్టర్ నిర్లక్ష్యం!

- రంగంలోకి టీడీపీ నేతలు
- ప్రాణానికి వెల కట్టిన ఆస్పత్రి నిర్వాహకులు
- ఫిర్యాదు తీసుకోని పోలీసులు

బుచ్చిరెడ్డిపాళెం:

డాక్టర్ నిర్లక్ష్యం వహించారు. నర్సులే వైద్యులుగా మారారు. గర్భిణికి కాన్పు చేశారు. చివరకు శిశువు మరణానికి కారణమయ్యారు. విషయం బయటకు పొక్కడంతో ఆస్పత్రి నిర్వాహకులు శిశువు ప్రాణానికి వెలకట్టి బేరాలు మొదలుపెట్టారు. టీడీపీ నేతలు రంగంలోకి దిగి కేసు లేకుండా చేశారు. కలకలం రేపిన ఈ ఘటన బుచ్చిరెడ్డిపాళెంలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో బుధవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. దగదర్తి మండలం లింగాలపాడుకు చెందిన మద్దెల మల్లికార్జున భార్య పుష్పలత నిండు గర్భిణి కావడంతో కాన్పు కోసం మంగళవారం ఉదయం 10 గంటలకు బుచ్చిరెడ్డిపాళెంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకొచ్చారు. ఎనిమా ఇచ్చిన డాక్టర్..



అపస్మారక స్థితిలో పుష్పలత

మరో గంటలో కాన్పు అవుతుందని చెబుతూ వచ్చారు. చివరకు రాత్రి 10 గంటలకు నర్సులు పుష్పలతను కాన్పు గదికి తీసుకువెళ్లారు. వాళ్లే వైద్యులుగా మారి కాన్పు చేశారు. శిశువు ఉమ్మనీరు ఎక్కువ తాగడంతో కంగారు పడిన నర్సులు డాక్టర్ హేమలతకు సమాచారం ఇచ్చారు. ఆమె రావడం ఆలస్యం కావడంతో కాన్పు అయ్యేలోగానే గర్భంలోని మగశిశువు మృతి చెందాడని శిశువు తండ్రి మల్లికార్జున మీడియా ఎదుట వాపోయాడు.



మీడియాకు గోడు వెళ్లబోసుకుంటున్న మల్లికార్జున

ఫిర్యాదు స్వీకరించని పోలీసులు

తనకు జరిగిన అన్యాయాన్ని చెప్పుకునేందుకు మల్లికార్జున మంగళవారం రాత్రి బుచ్చిరెడ్డిపాళెం పోలీస్ స్టేషన్‌కు వెళ్లాడు. అయితే, పోలీసులు ఫిర్యాదు తీసుకోలేదు. జరిగిన అన్యాయాన్ని చెప్పినా పట్టించుకోలేదు. బుధవారం రమ్మని చెప్పి పంపించేశారు. బుధవారం ఉదయం బుచ్చిరెడ్డిపాళెం, దగదర్తి మండలాల టీడీపీ నేతలు రంగంలోకి దిగి మల్లికార్జునతో రాజీ ప్రయత్నాలు మొదలుపెట్టారు. కేసు లేకుండా చేశారు.

వైద్యం ఇక్కడ.. ఉండేదెక్కడ!

▶ మొదటి పేజీ తరువాయి

కాంట్రాక్ట్ పోస్టులు కాగా.. మొత్తం 324 మంది ఏఎన్‌ఎంలు పనిచేస్తున్నారు. మిగిలిన 176 పోస్టులు రెండేళ్లుగా భర్తీ కాకుండా మిగిలిపోయాయి. వీటిలోనూ 2 కాంట్రాక్ట్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

నెల్లూరు నుంచే..

జిల్లాలోని కావలి మొదలుకొని వెంకటగిరి వరకు అనేక ప్రాంతాల్లో పనిచేసే ఏఎన్‌ఎంలలో అధిక శాతం మంది నెల్లూరు నగరంలోనే నివసిస్తున్నారు. ఈ విషయాన్ని వైద్య, ఆరోగ్య శాఖాధికారులు సైతం నిర్ధారిస్తున్నారు. ప్రభుత్వ వైద్యులు, ఏఎన్‌ఎంలు పనిచేసే ప్రాంతంలోనే నివాసం ఉండాలనే నిబంధన ఉంది. కేవలం 20 శాతం మంది ఏఎన్‌ఎంలు మినహా అందరూ పిల్లల చదువుల పేరుతో నగరాలకే పరిమితమయ్యారు. జాతీయ రహదారి వెంబడి గల ప్రాంతాల్లో పనిచేసే వారంతా బస్సులు, రైళ్లలో ఉద్యోగ ప్రాంతానికి రాకపోకలు సాగిస్తున్నారు. వీరిలో కొద్ది శాతం మంది విధులకు సక్రమంగా హాజరుకాని పరిస్థితి.

ఉదయగిరి వైపు చాలా కష్టం

జిల్లాలోని ఉదయగిరి, ఆత్మకూరు, ఎస్‌ఆర్‌పురం, గండిపాలెం, వరికుంటపాడు, మర్రిపాలెం తదితర ప్రాంతాల్లో దాదాపు 60 శాతానికి పైగా ఏఎన్‌ఎంలు లేరు. పోస్టులు మంజూరైనప్పటికీ ఎక్కువ మంది ఇక్కడ పనిచేయటానికి విముఖత చూపుతున్నారు. రాజకీయ పరపతి ఉన్న వారు డెప్యుటేషన్ వేయించుకుంటున్నారు. కొందరు డీఎంహెచ్‌ఓ కార్యాలయంలో పైరవీలు చేసి అయినా నగరానికి సమీప ప్రాంతాల్లో డెప్యుటేషన్‌పై పనిచేస్తున్నారు. దీంతో ఉదయగిరి, ఆత్మకూరు నియోజకవర్గాల్లో అత్యధిక శాతం ఖాళీలు ఏర్పడ్డాయి.

పోస్టుల భర్తీకి చర్యలు

జిల్లాలో ఖాళీగా ఉన్న ఏఎన్‌ఎం పోస్టుల్ని భర్తీ చేయటానికి వీలుగా ప్రభుత్వానికి నివేదించామని డీఎంహెచ్‌ఓ డాక్టర్ వరసుందరం చెప్పారు. ఏఎన్‌ఎంలు, వైద్యులు స్థానికంగా ఉండేలా చర్యలు తీసుకుంటామని, వారి పనితీరును పరిశీలిస్తున్నామని పేర్కొన్నారు.

బార్లలో ఎన్‌ఫోర్స్‌మెంట్ తనిఖీలు

- 40 పానశాలలపై కేసులు నమోదు

నెల్లూరు (క్రైమ్): నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు జరుపుతున్నారనే ఆరోపణల నేపథ్యంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు జిల్లా వ్యాప్తంగా బార్లపై బుధవారం దాడులు నిర్వహించారు. 40 బార్లపై కేసులు నమోదు చేశారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు నెల్లూరు ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ కమిషనర్ చెన్నకేశవరావు నేతృత్వంలో ఎక్సైజ్ అధికారులు 10 బృందాలుగా విడిపోయి జిల్లాలోని బార్లలో తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో 40 బార్లలో నౌకర్‌నామా లేకపోవడం, రికార్డులు సరిగా అమలు చేయకపోవడం, తదితర నిబంధనల ఉల్లంఘనపై కేసులు నమోదు చేశారు. అలాగే డిసెంబర్ 31 వరకు 115 బెల్టుషాపులపై కేసులు నమోదు చేశారు. బెల్టుషాపులకు మద్యం సరఫరా చేసిన కసుమూరులోని మానస వైన్స్, రాపూరు మండలం గోనుపల్లిలోని ఈఎన్ఆర్ వైన్స్, డక్కిలి సాయికృష్ణ వైన్స్‌పై కేసులు నమోదు చేసినట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు.

వేశ్యా గృహ నిర్వాహకుడిపై చర్యకు వినతి

- ఎస్పీకి ఫిర్యాదు చేసిన పెనుబల్లివాసులు

నెల్లూరు(క్రైమ్): మీడియా ముసుగులో వ్యభిచార గృహం నిర్వహిస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని బుచ్చిరెడ్డిపాళెం మండలం పెనుబల్లి గ్రామస్తులు కోరారు. ఈ మేరకు బుధవారం ఎస్పీ పీహెచ్‌డీ రామకృష్ణను క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 3 నెలల క్రితం కొడవలూరు మండలం కొత్తవంగల్లుకు చెందిన ఓ వ్యక్తి తాను ఓ చానల్‌లో పనిచేస్తున్నా నంటూ తమ గ్రామంలో స్థలాన్ని ఆక్రమించి ఇల్లు నిర్మించుకున్నాడని తెలిపారు. అప్పట్నుంచి ఇంట్లో గుట్టుచప్పుడు కాకుండా వ్యభిచార కేంద్రం నిర్వహిస్తున్నాడని చెప్పారు. మంచి పద్ధతి కాదని సూచించిన తమపై దౌర్జన్యానికి పాల్పడుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని వాపోయారు. అప్పట్నుంచి సదరు వ్యక్తి తమపై దౌర్జన్యం చేస్తున్నాడని, విచారణ జరిపించి న్యాయం చేయాలని కోరారు. స్పందించిన ఎస్పీ బుచ్చిరెడ్డిపాళెం ఇన్‌చార్జి సీఐ వెంకటేశ్వరరెడ్డికి ఫోన్ చేసి ఫిర్యాదును పరిశీలించి సదరు వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎస్పీని కలిసిన వారిలో రమాదేవి, జయమ్మ, హేమలత, రాములమ్మ, శేషయ్య, మస్తానయ్య, తదితరులు ఉన్నారు.

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య



హరి మృతదేహం

వెంకటాచలం: కుటుంబ కలహాలతో మనస్థాపం చెంది ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండలంలోని ఎగువ మిట్టలో మంగళవారం రాత్రి జరిగింది. ఎగువమిట్టకు చెందిన పూనమల్లి హరికి (45) 14 ఏళ్ల క్రితం అనూషతో వివాహమైంది. వీరికి సంతానం కలగకపోవడంతో కొన్నేళ్ల నుంచి ఇద్దరి మధ్య మనస్పర్థలు వచ్చాయి. తరచూ గొడవలు జరగడంతో మనస్తాపానికి గురైన హరి మంగళవారం రాత్రి ఇంట్లోనే ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సమాచారం తెలుసుకున్న ఎస్సై తన్నీరు నాగరాజు ఎగువమిట్టకు వెళ్లి మృతదేహాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేశారు.

రవాణా శాఖలో వివాదం

నెల్లూరు (టౌన్): నెల్లూరు రవాణా శాఖలో ఉన్నతాధికారి, విశ్రాంత కానిస్టేబుల్ మధ్య బుధవారం వివాదం చోటు చేసుకుంది. ఇటీవల ఓవర్ లోడ్‌తో తిరుగుతున్న ఓ కార్పొరేట్ స్కూల్ బస్సుపై రవాణా శాఖ అధికారులు కేసు నమోదు చేసి కార్యాలయానికి తరలించారు. ఐదు రోజులు గడుస్తున్నా వాహనాన్ని విడుదల చేయకపోవడంతో విశ్రాంత కానిస్టేబుల్ బుధవారం ఆర్టీఓ కార్యాలయానికి వచ్చారు. సదరు వాహనాన్ని ఎందుకు వదలలేదని సంబంధిత గుమస్తాను అడిగారు. అక్కడే ఉన్న ఉన్నతాధికారి జోక్యం చేసుకుని ప్రతి పనికి మీరెందుకు వస్తున్నారని నిలదీశారు. దీంతో ఇరువురి నడుమ తీవ్ర వాగ్వివాదం చోటుచేసుకుంది. ఈ విషయంపై ఉన్నతాధికారిని వివరణ కోరగా, ప్రతి పనికి విశ్రాంత ఉద్యోగి కార్యాలయానికి రావడంతో ఎందుకు వస్తున్నావని ప్రశ్నించడంతో తనపై వాగ్వివాదానికి దిగాడని పేర్కొన్నారు. అయితే విశ్రాంత ఉద్యోగి వివరణ మాత్రం మరోలా ఉంది. కార్పొరేట్ స్కూల్ బస్సును విడుదల చేయకుండా బస్సు సిబ్బందిని రోజుల తరబడి కార్యాలయం చుట్టూ తిప్పుకుంటుండటంతో కారణం తెలుసుకునేందుకు వచ్చానన్నారు. కానీ ఉన్నతాధికారి మీకేం పని, మీరెందుకు వచ్చారని గద్దించి అడగడంతో వాగ్వివాదం చోటుచేసుకుందని తెలిపాడు.

యువకుడి దారుణహత్య

గొంతు కోసి, బీరు బాటిళ్లతో విచక్షణా రహితంగా పొడిచి..


స్థానికులను విచారిస్తున్న డీఎస్పీ


రోధిస్తున్న మృతుడి బంధువులు

గూడూరు: పాత కక్షల నేపథ్యంలో పక్కా ప్రణాళికతో యువకుడి గొంతు కోసి, విచక్షణా రహితంగా బీరు బాటిళ్లతో పొడిచి హత్య చేసిన ఘటన పట్టణంలోని సాధూపేట కూడలి ప్రాంతంలో బుధవారం రాత్రి జరిగింది. ఈ ఘటన స్థానికంగా సంచలనం సృష్టించింది. పోలీసుల సమాచారం మేరకు.. పట్టణంలోని అరుంధతీయవాడకు చెందిన చిట్టమూరు రత్నం (25)కు అదే ప్రాంతానికి చెందిన గూడూరు మల్లి, శివ, చంద్ర, మహేష్‌కు పాత కక్షలు ఉన్నాయి. ఈ నెల 1వ తేదీ సోమవారం రాత్రి కూడా రత్నంపై కొందరు దాడికి పాల్పడగా, అతను తప్పించుకున్నాడు. బుధవారం రత్నం మనుబోలులోని పశువుల సంతకు వెళ్లి వ్యాపారం చేసుకుని, అక్కడి నుంచి అదే మండలం వీరంపల్లిలో కాన్పునకు వెళ్లిన భార్య చిట్టెమ్మ, కుమారుడిని చూసేందుకు వెళ్లాడు. సాయంత్రం అక్కడి నుంచి బయలుదేరి పట్టణంలోని సాధూపేట వద్ద దిగి ఇంటికి వస్తుండగా కొంత దూరం వచ్చే సరికి పథకం ప్రకారం అక్కడ పొంచి ఉన్న గూడూరు మల్లి, శివ, చంద్ర, మహేష్ కలిసి రత్నంపై ఒక్కసారిగా కత్తులు, బీరు బాటిళ్లతో దాడి చేశారు. రత్నంను పడేసి కత్తితో గొంతు కోశారు. బీరు బాటిళ్లు పగులగొట్టి విచక్షణా రహితంగా పొడిచారు. దీంతో రత్నం కేకలు వేయడంతో అక్కడున్న వారంతా కొన ఊపిరితో ఉన్న అతన్ని ఏరియా ఆస్పత్రికి తరలించారు. అప్పటికే రత్నం మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. కాగా తానే హత్య చేసినట్లు గూడూరు మల్లి 1వ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో లొంగిపోయినట్లు సమాచారం.


హత్యకు గురైన రత్నం


రత్నం (ఫైల్)

ఏరియా ఆస్పత్రిలో మిన్నంటిన

రత్నం హత్యకు గురయ్యాడనే సమాచారం అందుకున్న బంధువులు, స్థానిక అరుంధతీయవాడకు చెందిన వారు ఆస్పత్రి వద్దకు చేరుకుని కన్నీరుమున్నీరయ్యారు. రత్నంకు మూడేళ్ల కుమార్తె ఉండగా, కుమారుడు జన్మించి నెల కూడా కాలేదు. తమ బిడ్డను కిరాతకంగా హత్య చేశారని హతుడి సోదరుడు చిట్టమూరు మణి విలపించాడు.

డీఎస్పీ విచారణ

రత్నం హత్యకు గురైన సమాచారం తెలుసుకున్న డీఎస్పీ వీఎస్ రాంబాబు, పట్టణ, రూరల్ సీఐలు టీవీ సుబ్బారావు, అక్కేశ్వరరావుతోపాటు ఇన్‌చార్జి ఎస్సై నరేష్ సిబ్బందితో ఆస్పత్రికి చేరుకున్నారు. అనంతరం అక్కడి నుంచి ఘటనా స్థలానికి, మృతి ఇంటి సమీపంలోనూ ఆయన విచారించారు.

భీతిల్లిన గూడూరు

వరుస హత్యలతో గూడూరు పట్టణ ప్రజలు భీతిల్లుతున్నారు. గత నెల 10న రెండో పట్టణంలోని ఇందిరానగర్ ప్రాం తంలో పట్టపగలు డేగా పెద జయరామయ్య, చిన్న జయరామయ్య అతి కిరాతకంగా హత్యకు గురయ్యారు. నెల కూడా గడవక ముందే ఇలా జనసంచారం ఎక్కువగా ఉండే సాధూపేట కూడలి ప్రాంతం వద్ద రత్నంను అతి కిరాతకంగా గొంతు కోసి, బీరు బాటిళ్లతో విచక్షణా రహితంగా పొడిచి హత్య చేశారు.

రామాపురంలో మరో యువకుడు..

కోట: మండలంలోని రామాపురంలో బుధవారం రాత్రి 9 గంటల సమయంలో ఓ యువకుడు దారుణహత్యకు గురయ్యాడు. వాకాడు సీఐ సత్యనారాయణ సమాచారం మేరకు.. గ్రామానికి చెందిన సుబ్బయ్య, నాగమ్మ దంపతులకు కొడుకు చిట్టేడు శ్రీనివాసులు (25), ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. శ్రీనివాసులు గ్రామంలో వ్యవసాయం చేస్తూ తల్లిదండ్రులను పోషించుకుంటున్నారు. బుధవారం రాత్రి రామాపురం సమీపంలో రోడ్డుపై రక్తగాయాలతో పడి మృతి చెంది ఉండడాన్ని ఓ వృద్ధురాలు గుర్తించి కేకలు వేసింది. స్థానికులంతా గుమికూడారు. ఒంటిపై కత్తులు, వేటకొడవళ్లతో నరికిన ఆనవాళ్లు కనిపిస్తున్నాయి. కడుపులోని పేగులు సైతం బయటకు వచ్చినట్లు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. పోలీసుల విచారణలో చిట్టేడు బ్రాందీ షాపు వద్ద ఏడున్నర గంటల సమయంలో శ్రీనివాసులును చూసినట్లు సిద్ధమ్మకండ్రిగకు చెందిన ఓ యువకుడు తెలిపాడు. ఆటోడ్రైవర్‌తో కలిసి ఉండగా తాను చూశానని, ఇద్దరూ కలిసి ఆటోలో వెళ్లినట్లు వివరించాడు. యువకుడి హత్యకు వివాహేతర సంబంధమే కారణమని తెలుస్తోంది. కోడి పందేల వద్ద ఘర్షణలు కూడా కారణమై ఉండొచ్చని కొందరు తెలిపారు. ఘటన స్థలంలో ఎస్సై నారాయణరెడ్డి వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిర్వహించారు. కాగా ఈ హత్య తానే చేసినట్లు చెంగయ్య అనే వ్యక్తి పోలీసులకు లొంగిపోయాడు.


శ్రీనివాసులు మృతదేహం

పట్టపగలే ఇంట్లో చోరీ

■ రూ.లక్షపైగా నగదు అపహరణ


వస్తువులన్నీ చిందరవందరగా పడేసిన దృశ్యం

నాయుడుపేటటౌన్: పట్టణంలోని అమరాగార్డెన్ వీధిలో బుధవారం పట్టపగలే ఓ ఇంట్లో చోరీ జరిగింది. బాధితుల సమాచారం మేరకు.. పట్టణంలోని అమరాగార్డెన్ ప్రాంతంలో నివాసం ఉంటున్న బాషా బేల్దారి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలో బుధవారం ఉదయం పనుల నిమిత్తం బయటకు వెళ్లాడు. అతని భార్య రహమత్ కూడా పనికి వెళ్లింది. మధ్యాహ్నం బాషా భోజనానికి ఇంటికి వచ్చి చూసే సరికి ఇంటి తలుపులు పగులగొట్టి ఉండటాన్ని గుర్తించారు. గుర్తుతెలియని వ్యక్తులు ఇంట్లోకి ప్రవేశించి బీరువాలోని వస్తువులన్నీ చిందరవందరగా పడవేసి దాచి ఉన్న నగదును అపహరించుకు వెళ్లినట్లుగా గుర్తించారు. బాషా కుమారుడు ఆరోగ్యం బాగలేకపోవడంతో పలువురి వద్ద అప్పు చేసి సుమారు రూ.లక్ష పైగా తెచ్చి బీరువాలో దాచి ఉన్నట్లు బాధితులు తెలిపారు. ఈ క్రమంలో ఇంటికి తాళం వేసి ఉండటాన్ని గుర్తించి పట్టపగలే చోరీ చేసినట్లుగా గుర్తించారు. ఈ విషయమై బాధితుడు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

పూజారిని బెదిరించిన వ్యక్తి అరెస్ట్

కొడవలూరు: మండలంలోని రామన్నపాళెంలో అనంత కోదండరామస్వామి ఆలయ పూజారి కోదండరామాచార్యుల్ని ఇంట్లోకి వెళ్లి బెదిరించిన కేసులో అదే గ్రామానికి చెందిన తుమ్మల రమణయ్యను బుధవారం అరెస్ట్ చేసినట్లు ఎస్సై అంజిరెడ్డి తెలిపారు. కోదండరామస్వామి ఆలయంలో పూజారిగా ఉన్న కోదండరామాచార్యులు కొద్ది రోజుల క్రితం ఆ వృత్తిని వదిలేశారని, అప్పట్నుంచి ఆయన్ను గ్రామంలో ఉండకుండా వెళ్లిపోవాలని రమణయ్య బెదిరిస్తున్నాడన్నారు. ఈ క్రమంలో రామాచార్యుల ఇంట్లోకి రమణయ్య బెదిరించడంతో బాధితుడు ఫిర్యాదు చేశారన్నారు.

మహిళను వివస్త్ర చేసి దాడి

- దాడి ఘటన వీడియోలో చిత్రీకరణ
- పోలీసులకు ఫిర్యాదు చేస్తే నెట్‌లో అప్‌లోడ్ చేస్తామని బెదిరింపు
- ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితురాలు

నెల్లూరు(క్రైమ్): కేసును ఉపసంహరించుకోమని ఓ మహిళను వామపక్ష పార్టీకి చెందిన నేత, మరికొందరు ఆమె భర్తతో కలిసి వివస్త్రను చేసి దారుణంగా దాడి చేశారు. ఈ ఘటనను వీడియోలో చిత్రీకరించారు. పోలీసులకు ఫిర్యాదు చేస్తే వీడియోను నెట్‌లో అప్‌లోడ్ చేస్తామని బెదిరించారు. గాయాలపాలైన ఆమె నెల్లూరు జీజీహెచ్‌లో చికిత్స పొందుతోంది. ఈ ఘటన కల్లూరుపల్లి హౌసింగ్‌బోర్డు న్యూ ఇందిరమ్మకాలనీలో బుధవారం జరిగింది. బాధితురాలి సమాచారం మేరకు.. ఇందిరమ్మ కాలనీకి చెందిన అత్తులూరి సౌమ్య, ప్రదీప్ దంపతులు. వారికి ఇద్దరు పిల్లలు. సౌమ్య క్యాటరింగ్ పనులు చేసుకుంటుండగా, ప్రదీప్ ఆటోనడుపుకుంటూ జీవనం సాగిస్తున్నారు. కుటుంబ కలహాల నేపథ్యంలో దంపతులు వేర్వేరుగా జీవిస్తున్నారు. అదే ప్రాంతానికి చెందిన వామపక్ష పార్టీకి చెందిన శ్రీహరి ఆమెపై కన్నేశాడు. అప్పటి నుంచి ఆమెను ఎలాగైనా లొంగ దీసుకోవాలని పథకం పన్నాడు. ఈ నేపథ్యంలో గతేడాది సెప్టెంబర్ 1వ తేదీ సౌమ్య పనులు ముగించుకుని నగరంలో నుంచి ఇంటికి వస్తుండగా అన్నమయ్య సర్కిల్ వద్ద ఆమెను అడ్డగించి బలవంతం చేయబోయాడు. ప్రతిఘటించిన బాధితురాలు అతని నుంచి తప్పించుకుంది. అప్పట్లో నాల్గో నగర పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు శ్రీహరిపై లైంగిక దాడి యత్నంతోపాటు ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేశారు. అనంతరం కేసును విచారణ నిమిత్తం ఎస్సీ, ఎస్టీ సెల్‌కు బదలాయించారు. ఈ విషయమై శ్రీహరి కేసును రాజీ చేసుకోమని లేదంటే అంతు చూస్తామని బెదిరించసాగాడు. ఆమె నిరాకరించడంతో భర్త, అత్తమామల ద్వారా ఆమెపై ఒత్తిడి పెంచాడు. ఒక దశలో ఆమె ఇంటిపై దాడికి యత్నించగా బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు పరారయ్యారు. అప్పటి నుంచి ఆమె పలుమార్లు స్థానిక నెల్లూరురూరల్ పోలీసులకు శ్రీహరి నుంచి తన ప్రాణాలకు ముప్పు ఉందని రక్షణ కల్పించాలని అభ్యర్థించింది. అయినా వారు పెద్దగా పట్టించుకోలేదు. అందుకు శ్రీహరి తనకున్న పలుకుబడిని ఉపయోగించి పోలీసులపై ఒత్తిడి తేవడమే కారణం. దీంతో బాధితురాలు ఎస్పీని కలిసేందుకు వెళ్లగా ఎస్పీ అందుబాటులో లేకపోవడంతో వెనుదిరిగింది. ఈ నేపథ్యంలో బుధవారం సాయంత్రం సౌమ్య టీ అంగడికి వెళ్లి వస్తుండగా నీ భర్త పార్టీ ఆఫీసు వద్ద ఉన్నాడని, అక్కడికి రమ్మని ఆమెను కొందరు పార్టీ కార్యాలయం వద్దకు తీసుకెళ్లారు. అక్కడ శ్రీహరి, సౌమ్య భర్త ప్రదీప్, మరికొందరు ఆమెను వివస్త్రను చేసి దాడి చేశారు. ఈ దృశ్యాన్ని వీడియోలో చిత్రీకరించారు. ఈ విషయం బయటకు చెబితే వీడియోను నెట్‌లో అప్‌లోడ్ చేస్తామని ఆమెను బెదిరించారు. దాడి ఘటనలో ఆమెకు గాయాలయ్యాయి. ఆమె జీజీహెచ్‌లో చేరింది. ఇంతలో విషయం తెలుసుకున్న ప్రత్యర్థి వర్గానికి చెందిన ఓ మహిళ ఆస్పత్రికి చేరుకుని ఆమెను బలవంతంగా ఆస్పత్రిలో నుంచి తీసుకెళ్లేందుకు యత్నించగా బాధితురాలు ప్రతిఘటించింది. నీపై సైతం కేసు పెడుతామని బెదిరించడంతో ఆమె అక్కడి నుంచి జారుకొంది. ఈ మేరకు బాధితురాలు జీజీహెచ్ ఔట్ పోస్టు పోలీసులకు ఫిర్యాదు చేసింది. తనపై దాడి చేసిన శ్రీహరి, ప్రదీప్‌తోపాటు అందరిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె కోరింది. శ్రీహరి నుంచి తన ప్రాణాలకు రక్షణ కల్పించాలని ఆమె పోలీసు ఉన్నతాధికారులను కోరారు.


ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సౌమ్య

భవిష్యం



మేషం: పనులు ముందుకు సాగక నిరాశ చెందుతారు. ధనవ్యయం. అనారోగ్య సూచనలు. బంధు వర్గంతో విభేదాలు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళం.

వృషభం: ప్రముఖుల నుంచి పిలుపు అందుకుంటారు. ఆర్థిక పరిస్థితి ఆశాజనకం. పలుకుబడి పెరుగుతుంది. వస్తులాభాలు. వృత్తి, వ్యాపారాలు సజావుగానే సాగుతాయి.

మిథునం: మిత్రులే శత్రువులుగా మారతారు. అనుకోని ఖర్చులు. ఆరోగ్యభంగం. శ్రమ తప్పదు. పనుల్లో అవరోధాలు. వృత్తి, వ్యాపారాలు మందకొడిగా సాగుతాయి.

కర్కాటకం: దూరప్రాంతాల నుంచి శుభవార్తలు. వాహనయోగం. భూవివాదాల పరిష్కారం. ఆస్తి విషయంలో ఒప్పందాలు. వృత్తి,వ్యాపారాలలో ముందడుగు వేస్తారు.

సింహం: పనులు వాయిదా వేస్తారు. ఆర్థిక ఇబ్బందులు. రుణదాతల ఒత్తిడులు. మిత్రులతో వివాదాలు. వృత్తి,వ్యాపారాలు నిరాశ పరుస్తాయి.

కన్య: కొత్త ఉద్యోగాలు లభిస్తాయి. ప్రముఖులతో పరిచయాలు. సంఘంలో ఆదరణ. వస్తు, వస్త్రలాభాలు. వ్యాపార, ఉద్యోగాలలో నూతనోత్సాహం.

తుల: ఇంటర్వ్యూలలో విజయం. ఆప్తుల సలహాలు పాటిస్తారు. పాతమిత్రుల కలయిక. భూములు, వాహనాలు కొంటారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూల వాతావరణం.

వృశ్చికం: రుణదాతల ఒత్తిడులు. అనుకోని ప్రయాణాలు. ఇంటాబయటా సమస్యలు. బంధువుల తాకిడి పెరుగుతుంది. వృత్తి, వ్యాపారాలలో చిక్కులు.

ధనుస్సు: శ్రమ తప్ప ఫలితం ఉండదు. పనుల్లో జాప్యం జరిగే అవకాశం ఉంది. రాబడికి మించి ఖర్చులు అవుతాయి. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి.

మకరం: మిత్రుల సలహాలు పాటిస్తారు. సంఘంలో గౌరవం. ఆస్తి వివాదాల నుంచి బయటపడతారు. వస్తు లాభాలు. వృత్తి, వ్యాపారాలలో అనుకూలం.

కుంభం: గత సంఘటనలు గుర్తుకు వస్తాయి. సభలు,సమావేశాలలో పాల్గొంటారు. బాకీలు వసూలవుతాయి. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో పురోగతి.

మీనం: కొన్ని కార్యక్రమాలు హఠాత్తుగా విరమిస్తారు. శ్రమాధిక్యం. నిర్ణయాలు మార్చుకుంటారు. ఆధ్యాత్మిక చింతన. వ్యాపారాలలో స్వల్ప లాభాలు. ఉద్యోగులకు నిరుత్సాహం.

– సింహంభట్ల సుబ్బారావు

‘క్రియ’.. పిల్లల పండుగ

- రాష్ట్రస్థాయి అంతర పాఠశాలల సాంస్కృతిక పోటీలు
- ఈ నెల 27, 28 తేదీల్లో కాకినాడ జేఎన్‌టీయూ వేదిక
- సహ పాఠ్యాంశాల్లో ప్రతిభగల విద్యార్థులకు అవకాశం

సాక్షి, నెల్లూరు: విద్యార్థి చదువుతోపాటు సహ పాఠ్యాశాల్లో, ఆసక్తి ఉన్న రంగాల్లో ప్రతిభ కబరిచే వారిని ప్రోత్సహించేందుకే లక్ష్యంగా క్రియ సంస్థ ఆధ్వర్యంలో ప్రతీఏటా ‘క్రియ’.. పిల్లల పండుగ నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది జనవరి 27, 28 తేదీల్లో కాకినాడ జేఎన్‌టీ యూనివర్సిటీలో నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ కార్యదర్శి ఎస్‌ఎస్‌ఆర్ జగన్నాథరావు తెలిపారు. ఇందులో రాష్ట్రస్థాయి అంతర పాఠశాలల సాంస్కృతిక పోటీలు ఉంటాయన్నారు. ఆసక్తిగల విద్యార్థులు ఈ నెల 23 తేదీలోపు వారి వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలన్నారు. ప్రభుత్వ/ ప్రవేటు విద్యార్థులు ఈ పోటీలో పాల్గొనవచ్చన్నారు. వివరాలు, ఎలా దరఖాస్తు చేసుకోవాలి, నిబంధనలు నిడమర్రు ఎంఈవో వంగపండు నర్శింహమూర్తి తెలిపారు.

మూడు విభాగాల్లో

ఈ పోటీలు మూడు విభాగాల్లో నిర్వహిస్తారు. 1నుంచి 5వ తరగతి విద్యార్థులు సబ్ జూనియర్స్‌గా, 6, 7వ తరగతులు జూనియర్స్‌గా, 8, 9, 10 తరగతి విద్యార్థులు సీనియర్ విభాగాలుగా పరిగణిస్తారు. అంశం, కాల వ్యవధి, నిబంధనల వివరాలు ఇలా ఉంటాయి.

పోటీల వివరాలు ఇలా..

అంశం	వ్యవధి నిమిషాలు	నియమాలు
లఘు నాటికలు	30	రికార్డు సంభాషణలు అనుమతించబడవు
నృత్యం–గ్రూపు	7	శాస్త్రీయ/ జానపద నృత్యాలు
పాటలు– వ్యక్తిగతం	4	లలిత/ జానపద పాటలు
గ్రూపు		
పోస్టర్ ప్రజంటేషన్	3	స్వచ్ఛభారత్, పర్యావరణం
సైన్సు ప్రయోగాలు	3	ప్రయోగం చేసి వివరించాలి
తెలుగులో మాట్లాడటం	2	ఇచ్చిన అంశంపై తెలుగులో మాట్లాడాలి
విచిత్ర వేషధారణ	2	సంభాషణలు అనుమతించ బడవు
వాద్య సంగీతం	5	రాగ/ తాళ ప్రధానం
క్విజ్ –గ్రూప్ (ఇద్దరు)	30	రాత పరీక్ష, మౌఖికం
లఘు చిత్ర సమీక్ష	3	చూపించిన లఘు చిత్రపై సమీక్ష రాయాలి
కథా రచన	60	అంశం అప్పుడు ప్రకటిస్తారు
మ్యాప్	30	భారత్ మ్యాప్ ఇస్తారు
అంతర్జాలంలో అన్వేషణ	30	జవాబులు స్మార్ట్‌ఫోన్‌లో వెతికిరాయాలి
కథ చెప్పడం	5	కథ చెప్పే విధానానికి ప్రాధాన్యం ఇవ్వబడును
ప్రాజెక్టు పని	3	ముందుగా తయారు చేసుకుని తేవాలి
చిత్రలేఖనం	60	షీట్ ఇస్తారు, అంశం అక్కడ ప్రకటిస్తారు
దస్తూరి	30	తెలుగులో ఇచ్చిన పేరా చూసి రాయాలి
సృజనాత్మక వస్తువులు	60	తక్కువ ఖర్చుతో అక్కడే తయారు చేయాలి
ఏకపాత్రాభినయం	5	రికార్డు చేయబడిన సంభాషణలు వద్దు
మట్టితో బొమ్మలు చెయ్యడం	60	అంశం అప్పటికప్పుడు ప్రకటిస్తారు.



పోటీల నిబంధనలు ఇలా,,

➡ ఈ పోటీలకు ఎటువంటి ప్రవేశ రుసుం చెల్లించాల్సిన అవసరంలేదు, ఇతర రాష్ట్రాలలోని తెలుగు విద్యార్థులు కూడా పాల్గొనవచ్చు.

➡ పోటీల వారీగా పిల్లల సంఖ్యను, పాఠశాల వివరాలను ఈ నెల 23 తేదీలోపు వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలి.

➡ సినిమా పాటలు, సినీ సంబంధిత నృత్యాలు అనుమతించబడవు.

➡ డిబేట్ అంశాలు: అభివృద్ధి– పర్యావరణం, డబ్బుతో ఆనందం వస్తుందా?, తెలివితేటలు– కష్టించే తత్వం, రిజర్వేషన్స్, వీటిలో ఒక దానిపై అనుకూలంగా గాని, ప్రతికూలంగా గాని రాత పరీక్ష వ్రాయాలి. ఎంపికైన గ్రూపులు అదే అంశంపై మాట్లాడాలి.

➡ ప్రతీ పోటీకి, ప్రతీ విభాగంలోనూ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానలతోపాటు రెండు ప్రోత్సాహక బహుమతులు ఉంటాయి.

➡ నిబంధనలు, ఫలితాల విషయంలో నిర్వహకులదే తుది నిర్ణయం

➡ పిల్లలతో పాటు ఉపాధ్యాయులుగాని, వారి తల్లి తండ్రులు గానీ రావాలి

➡ వ్రాత పరీక్షకు హాజరయ్యేవారు అట్ట ఎవరికి వారే తెచ్చుకోవాలి.

మరిన్ని వివరాలుకు
www.kriyaonline.org
వెబ్‌సైట్‌ను సందర్శించి, ఈ నెల 23లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి
మొబైల్ నంబర్లు: 83400 67789 / 81849 25454 / 72888 22599 సంప్రదించవచ్చు

నెల్లూరు వాతావరణం

గరిష్టం: 31.3° / కనిష్టం: 22.8°

నేడు
తేలికపాటి గాలులు వీస్తాయి.
ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది.
ఉదయం ఆహ్లాదకరంగా ఉంటుంది.
గరిష్టం 33 డి.సె. కనిష్టం 24 డి.సె.

శుక్రవారం
చిరుగాలులు వీస్తాయి. ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది. ఉదయం వాతావరణం వేడిగా ఉంటుంది.
గరిష్టం 32 డి.సె.కనిష్టం 22 డి.సె.

శనివారం
తేలికపాటి గాలులు వీస్తాయి.
ఉదయం ఆహ్లాదంగా ఉంటుంది.
ఆకాశం మేఘావృతమై ఉంటుంది.
గరిష్టం 32 డి.సె. కనిష్టం 23 డి.సె.

తిరుమల సమాచారం

తిరుమలలో బుధవారం భక్తుల రద్దీ చాలా తక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే పరిస్థితి లేకుండా డైరెక్ట్‌గా పంపించేస్తున్నారు.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:
ఉచిత గదులు – 10 ఖాళీ ఉన్నాయి.
రూ.50 గదులు – 25 ఖాళీ ఉన్నాయి.
రూ.100 గదులు – 55 ఖాళీ ఉన్నాయి.
రూ.500 గదులు – 10 ఖాళీ ఉన్నాయి.

సేవలు
సహస్ర దీపాలంకరణ – 240 ఖాళీ ఉన్నాయి.
వసంతోత్సవం – 150 ఖాళీ ఉన్నాయి.
ఆర్జిత బ్రహ్మోత్సవం – 200 ఖాళీ ఉన్నాం

గురువారం ప్రత్యేక సేవ : తిరుప్పావడ

నెల్లూరు బులియన్

బంగారం		
ఒక గ్రాము		రూ.2,816
సవర		రూ.22,528
వెండి కిలో		రూ.41,800
గ్రాము	రిటైల్ ధర	రూ.41.80

(బులియన్ మార్కెట్ సమాచారం మేరకు)

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ చికెన్ ధరలు

బ్రాయిలర్	₹ 98
లేయర్	₹ 56
బ్రాయిలర్ చికెన్	₹160
స్కిన్‌లెస్ చికెన్	₹ 188
లేయర్ చికెన్	₹ 95

నిమ్మ ధరలు(బస్తా)

	సన్నవి	పెద్దవి	పండ్లు
వెంకటగిరి	500	1200	600
పొదలకూరు	550	1000	200
గూడూరు	600-800	900-1800	300-600

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్, నికోబార్ దీవుల్లో మోస్తరుగా వర్షం పడుతుంది. జమ్మూ, కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో తేలికపాటి వాన లేదా మంచు కురిసే అవకాశం ఉంది. కేరళలోని కోస్తా ప్రాంతాల్లో చెదురుమదురుగా వర్షం కురుస్తుంది. ఉత్తరప్రదేశ్, హరియాణా, పంజాబ్, బిహార్, అసోం, పశ్చిమబెంగాల్‌లలో మోస్తరు నుంచి దట్టమైన పొగమంచు కప్పి ఉంటుంది. ఉత్తర ప్రదేశ్, బిహార్‌లలో రోజంతా చల్లని వాతావరణం ఉంటుంది.

గుంటూరు వాతావరణం

గరిష్టం కనిష్టం
31.8°/16.0°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	18.4	07.4
కోల్‌కతా	23.8	13.7
బెంగళూరు	27.6	18.4
ముంబై	30.0	16.4
చెన్నై	30.2	22.6

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
కర్నూలు	32.3/19.7	రాజమండ్రి	30.3/19.4
అనంతపురం	32.0/17.1	తాడేపల్లిగూడెం	30.3/19.4
ఒంగోలు	31.9/22.2	వరంగల్	30.3/18.0
గుంటూరు	31.8/16.0	కాకినాడ	29.8/20.0
కడప	31.7/18.5	కరీంనగర్	29.8/12.5
నెల్లూరు	31.3/22.8	విజయవాడ	29.7/19.0
చిత్తూరు	31.2/19.3	విశాఖపట్నం	29.4/21.5
తిరుపతి	31.2/19.3	ఆదిలాబాద్	29.4/07.0
మహబూబ్‌నగర్	31.1/18.9	హైదరాబాద్	29.2/16.9
ఖమ్మం	31.0/14.2	రంగారెడ్డి	29.2/16.9
మెదక్	30.7/12.0	నల్లగొండ	29.2/15.0
నిజామాబాద్	30.4/14.9	శ్రీకాకుళం	28.0/16.0
ఏలూరు	30.3/19.4	విజయనగరం	28.0/16.0

బుల్లితెర

www.sakshi.com

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 మనసులో మాట
ఉ.11.30 పొలిటికల్ కారిడార్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 లక్కీ ఛాన్స్
ఉ.09.30 కూలీ
మ.12.00 శ్రీ షిర్డి సాయిబాబా మహాత్మ్యం
సా.06.00 బద్ర
రా.09.00 గగనం



హెచ్‌బీవో
ఉ.07.56 ద కరాటే కిడ్-2
మ.12.03 మ్యాన్ ఆఫ్ స్టీల్
మ.02.27 పుస్ ఇన్ బూట్స్
సా.05.53 ద డిక్టేటర్
రా.09.00 కుంగ్‌ఫు పాండా 2



మా మూవీస్
ఉ.07.00 గోకులంలో సీత
మ.12.00 హ్యాపి
మ.03.00 శ్రీ
సా.06.00 అందరివాడు
రా.09.00 హలోబ్రదర్



మూవీస్ నౌ
ఉ.06.00 షాంఘై నూన్
ఉ.11.25 ఎంటర్ ద డ్రాగన్
మ.03.05 ఆక్టోపస్సీ
రా.07.15 జార్జ్ ఆఫ్ ద జంగిల్
రా.10.50 క్యాసినో రాయల్



స్టార్ మూవీస్
ఉ.06.55 ఏలియన్ వర్సెస్ ప్రిడేటర్
ఉ.11.15 కుంగ్‌ఫు హ్యాసిల్
మ.01.11 ఐస్ ఏజ్
సా.04.32 జుమాంజీ
రా.09.00 స్పీడ్



జీ సినిమా
మ.12.23 రామయ్యా వస్తావయ్యా
మ.03.20 లింగా
సా.06.09 డేరింగ్‌బాజ్ 3
రా.09.00 శూర్‌వీర్
రా.11.49 షేర్ ఏ జిగర్

రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు: సిటీ - 99492 63138 సెంట్రల్ - 80088 95007 పొగతోట - 94415 23048 స్టోన్‌హౌస్‌పేట- 93471 06165 బృందావనం - 90303 48021 క్రైమ్ - 94939 49370



సావిత్రిభాయి పూలే సేవలు చిరస్మరణీయం

నెల్లూరు రూరల్: ప్రముఖ సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావ్ పూలే సతీమణి సావిత్రిభాయి తొలి మహిళ ఉపాధ్యాయినిగా స్త్రీవిద్య కోసం అందించిన సేవలు చిరస్మరణీయమని పలువురు బీసీ సంఘాల నేతలు కొనియాడారు. సావిత్రిభాయి పూలే 187వ జయంతిని పురస్కరించుకుని మినీబైపాస్ రోడ్డులోని పూలే దంపతుల విగ్రహాలకు బీసీ, ప్రజాసంఘాల నాయకులు బుధవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకుడు దేవరాల సుబ్రహ్మణ్యం యాదవ్, మహిళా నేత పద్మజాయాదవ్, బీసీ జేఏసీ కన్వీనర్ జనార్దన్ రాజు, బీసీ ఎంప్లాయిస్ జేఏసీ నేతలు నరసయ్య, అమరేంద్ర, భాస్కర్, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, ఐద్వా నేతలు విజయమ్మ, అరిగెల రమమ్మ, తదితరులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్త్రీల, దళితుల, వితంతువులను దురాచార సంకెళ్ల నుంచి విముక్తి చేసేందుకు ఉద్యమాలను నడిపిన గొప్ప సంఘసంస్కర్త సావిత్రిభాయి పూలే అని కొనియాడారు. తొలి మహిళా ఉపాధ్యాయినిగా మహిళా అక్షరాస్యత సాధనకు ఎనలేని కృషి చేశారని తెలిపారు.

- కులవివక్ష పోరాట సమితి ఆధ్వర్యంలో పూలే దంపతులకు నివాళులు అర్పించారు. కేవీపీఎస్ నాయకులు ఆలూరి తిరుపాల్. అల్లాడి గోపాల్, ఉండ్రాళ్ల మాల కొండయ్య, నారు కృష్ణయ్య, నక్కా రాధయ్య, బాబు, పెంచలనరసయ్య, తదితరులు పాల్గొన్నారు.
- కొండాయపాళెం దళితవాడలోని నగర పాలక ప్రాథమిక పాఠశాలలో సావిత్రిభాయిపూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దేవరాల సుబ్రహ్మణ్యం యాదవ్, ఎస్ఎంసీ వైస్‌చైర్మన్ పరిమళ, స్కూల్ హెచ్ఎం భాస్కర్‌రావు, ఉపాధ్యాయులు హరీష్, మాధవి, స్వాతి, శిరీష, విద్యార్థులు పాల్గొన్నారు.
- పొదలకూరు రోడ్డులోని సూర్య స్కూల్‌లో సావిత్రి భాయి పూలే చిత్రపటానికి బాలభవన్ డైరెక్టర్ సుభద్రా దేవి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరెస్పాండెంట్, కార్పొరేటర్ వహిద, జయలలిత, తదితరులు పాల్గొన్నారు.
- కరెంటాఫీస్ సెంటర్‌లోని సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘ కార్యాలయంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉల్లిపాయల శంకరయ్య సావిత్రిభాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘ నేతలు మల్లికార్జున, మధుబాబు, గిరీష్, నరసింహులు, చంద్ర, తదితరులు పాల్గొన్నారు.



సావిత్రిభాయి పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నేతలు



పూలేకు నివాళులర్పిస్తున్న బీసీ సంక్షేమ సంఘ నేతలు

సావిత్రిభాయి జీవిత చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలి

నెల్లూరు(వీఆర్సీసెంటర్): మహాత్మ జ్యోతిరావు పూలే సతీమణి సావిత్రిభాయి పూలే జీవిత చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలని కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు ఉడుతా వెంకట్రావ్ డిమాండ్ చేశారు. సావిత్రిభాయి పూలే జయంతిని పురస్కరించుకుని మినీబైపాస్‌లోని పూలే దంపతుల విగ్రహాలకు కాంగ్రెస్ నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ తొలి మహిళా ఉపాధ్యాయినిగా సావిత్రిభాయి మహిళల అక్షరాస్యతకు కృషి చేశారని కొనియాడారు. పీసీసీ అధికార ప్రతినిధి కే రఘురాంముదిరాజ్, కాంగ్రెస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు అల్లూరు అనూరాధ, నాయకులు అల్లావుద్దీన్, చింతల మధుబాబు, టీ నారాయణరావు, శివాచారి, మంజుల, మైమత్‌షా, ఫయాజ్ పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న ఐద్వా నేతలు



కొండాయపాళెం స్కూల్‌లో..



సూర్య స్కూల్‌లో..

ఘనంగా రమణమహర్షి జయంతి



నెల్లూరు(బృందావనం): నగరంలోని మహర్షి రమణ రీసెర్స్ సెంటర్ ఆధ్వర్యంలో భగవాన్ రమణమహర్షి 138వ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. విజయమహల్‌గేట్ సమీ పంలోని చింతారామ మూర్తి కల్యాణ మండపంలోని గీతా మందిరంలో ఉదయం శివుడికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహిం చారు. అనంతరం రమణ మహర్షి భక్తి గీతాలను ఆలపించారు. సామాజి క సేవలో భాగంగా పేదలకు దుప్పట్లు, వస్త్రాలు పంపిణీ చేశారు. రీసెర్చ్ సెంటర్ నిర్వాహకుడు చిల్లర సుబ్బారావు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

పేదల సంక్షేమమే ధ్యేయం



నెల్లూరు సిటీ: పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని టీడీపీ నగర నియోజకవర్గ ఇన్‌చార్జి ముంగమూరు శ్రీధర్‌కృష్ణారెడ్డి పేర్కొన్నారు. నగరంలోని 4,16,47 డివిజన్‌లలో బుధవారం జన్మభూమి–మాఊరు కార్యక్రమం నిర్వహించారు. కొత్త పింఛన్లు, రేషన్‌కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులందరికీ రేషన్ కార్డులు, పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ అజీజ్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, టీడీపీ కార్పొరేటర్లు మామిడాల మధు, బాలకోటేశ్వరరావు, ఉచ్చి భువనేశ్వరప్రసాద్, శైలజ, ధర్మవరపు సుజాతారావు పాల్గొన్నారు.

నెల్లూరు రూరల్: పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని టీడీపీ రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదాల ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని గొల్లకందుకూరు, సజ్జాపురం గ్రామాల్లో బుధవారం జరిగిన జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం నూతన రేషన్‌కార్డులకు లబ్ధిదారులకు అందజేశారు. అలాగే నగరంలోని భక్తవత్సలనగర్‌లో 22వ డివిజన్ కార్పొరేటర్ బొల్లినేని శ్రీవిద్య ఆధ్వర్యంలో జన్మభూమి–మాఊరు కార్యక్రమం నిర్వహించారు. విజయడెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై కొత్త రేషన్‌కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, కార్పొరేటర్ నూనె మల్లికార్జునయాదవ్, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లపాక అనురాధ, బొల్లినేని శ్రీహరినాయుడు, వెంకటేశ్వర్లు గౌడ్, హరిబాబు యాదవ్, గొల్లకందుకూరు సర్పంచ్ పొనకా ప్రతిమ, మండలాధికారులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌కు నారాయణ విద్యార్థులు



నెల్లూరు (టౌన్): కోల్‌కత్తాలో జరగనున్న 17వ భారత క్రికెట్ అకాడమీ జాతీయ సీనియర్ చాంపియన్ పోటీలకు నారాయణ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు ఎంపికైనట్లు ఆ కళాశాల సెక్రటరీ వినయ్‌కుమార్ తెలిపారు. బుధవారం నగరంలోని నారాయణ ఇంజినీరింగ్ కళాశాలలో ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆల్‌రౌండర్ ప్రతిభ కలిగిన వాసీమ్‌అహ్మద్, టీ వెంకటేష్, నితీష్‌రెడ్డి, అఖిల్‌రెడ్డి హైదరాబాద్ జట్టులో ఆడనున్నట్లు వెల్లడించారు. నారాయణ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులురెడ్డి, పీడీ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

దంత వ్యాధులపై అవగాహన అవసరం



నెల్లూరు రూరల్: దంత వ్యాధులపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని 26వ డివిజన్ కార్పొరేటర్ పిగిలం ప్రవీణ అన్నారు. బుజబుజనెల్లూరు పంచాయతీ కార్యాలయంలో నారాయణ దంత వైద్య కళాశాల ఆధ్వర్యంలో బుధవారం ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరం ప్రారంభోత్సవానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మారిన ఆహారపు అలవాట్లతో దంత సమస్యలు ఎక్కువయ్యాయని తెలిపారు. ఉచిత వైద్య శిబిరం ద్వారా దంత సమస్యలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. అనంతరం వైద్యులు విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించి మందులు, టూత్‌పేస్టులు పంపిణీ చేశారు. గ్రామ రెవెన్యూ అధికారి రాజగోపాల్, స్థానిక నేతలు పిగిలం నరేష్, రాము, రమేష్, నారాయణ వైద్యులు విజయ శంకర్ యాదవ్, రమేష్‌రెడ్డి, శరత్, దిలీప్, తదితరులు పాల్గొన్నారు.

8 నుంచి సంక్రాంతి ఆటల పోటీలు

నెల్లూరు రూరల్: సౌత్‌మోపూరులో ఈ నెల 8 నుంచి 16వ తేదీ వరకు సం క్రాంతి ఆటల పోటీలను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు సుధాకర్, వి జయసారథి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సౌత్‌మోపూరు యూ త్ ఆధ్వర్యంలో క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, ముగ్గుల పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు చెప్పారు. వివరా లకు 8500536822, 84639 08517 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

పాత రోడ్లకు కొత్త శిలాఫలకాలు

పొదలకూరు: మండలంలోని దుగ్గుంట పంచాయతీలో వ్యవసాయ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పాత సిమెంట్ రోడ్డుకు కొత్తగా శిలాఫలకం వేశారు. మంత్రి జన్మభూమి ప్రారంభం రోజైన మంగళవారం దుగ్గుంట పంచాయతీ గ్రామసభలో పాల్గొన్నారు. తొలుత సభలో ప్రసంగాన్ని ముగించుకొని అదే పంచాయతీ కొనగలూరులో శ్మశాన వాటికను ప్రారంభించి, పాత సీసీ రోడ్డుపక్కనే రూ.ఐదు లక్షలతో సిమెంట్ రోడ్డును ప్రారంభిస్తున్నట్లు శిలాఫలకానికి కొబ్బరికాయ కొట్టారు. దీంతో మంత్రి చర్యలను చూసిన గ్రామస్తులు విస్తుపోవాల్సి వచ్చింది.


ఏడాదిన్నర క్రితం ప్రారంభం

ఆగస్టు 13, 2016న దుగ్గుంట పంచాయతీ పర్యటనకు విచ్చేసిన సందర్భంగా సర్వేపల్లి ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్‌రెడ్డి కొనగలూరులో సీసీ రోడ్డును ప్రారంభించారు. దుగ్గుం టరాజుపాళెం సీసీ రోడ్డు, కొనగలూరు సీసీ రోడ్డు రెండు కలిపి రూ.14 లక్షలతో పూర్తి కావడంతో ఒకే శిలాఫలకాన్ని నిర్మించి సర్పంచ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధులు, పంచాయతీ 14వ ఆర్థిక సంఘ నిధులను కలిపి దుగ్గుంటరాజుపాళెంలో రూ.8 లక్షలు, కొనగలూరులో రూ.ఆరు లక్షలతో సిమెంట్ రోడ్లను అప్పట్లో నిర్మించారు. అయితే మంత్రి కొనగలూరులో వేసిన శిలాఫలకంలో సిమెంట్ రోడ్డును రూ.ఐదు లక్షలతో ప్రారంభిస్తున్నట్లు ఉంది. ఇది కూడా ఎస్డీఎఫ్ నిధులతో పాటు ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో పూర్తయినట్లు శిలాఫలకంలో ఉండటంతో గ్రామస్తులు అయోమయానికి గురవుతున్నారు. ఇదే శిలాఫలకంలో రూ.90 లక్షలతో పంచాయతీలో 60 పక్కా ఇళ్లను ప్రారంభించినట్లు ఉంది. దీంతో కిందిస్థాయి టీడీపీ నాయకులు మంత్రిని తప్పుదారి పట్టిస్తున్నారా.. లేక అధికారుల అవగాహన రాహిత్యమో పంచాయతీ ప్రజలకు అర్థం కావడం లేదు. దీంతో మండలంలో ఎమ్మెల్యే ప్రారంభించిన సీసీ రోడ్లనే తిరిగి మంత్రి ప్రారంభిస్తున్నారాననే చర్చ జరుగుతోంది.

ఎస్డీఎఫ్ నిధులే

కొనగలూరులో మంత్రి వేసిన శిలాఫలకం రూ.ఐదు లక్షలు ఎస్డీఎఫ్ నిధులకు సంబంధించినవే. శంకుస్థాపనకు బదులు ప్రారంభోత్సవంగా శిలాఫలకంలో వేయించినట్లు ఉంది. మంగళవారం కార్యక్రమానికి హాజరుకాలేదు.
– చంద్రశేఖర్, పీఆర్ ఏఈ, పొదలకూరు


కొనగలూరులో మంత్రి సోమిరెడ్డి ఆవిష్కరించిన ప్రారంభోత్సవ శిలాఫలకం


ఎమ్మెల్యే కాకాణి ప్రారంభించిన శిలాఫలకం

- ▶ మంత్రి సోమిరెడ్డి వ్యవహార శైలి
- ▶ ఏడాది క్రితం సీసీ రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే కాకాణి
- ▶ తప్పదారి పట్టిస్తున్న కిందిస్థాయి నాయకులు


చిత్తూరు జిల్లా పర్యటనలో ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్ మోహన్‌రెడ్డిని కలిసిన ప్రవాస భారతీయుడు ఏలూరు నరేంద్ర, నారాయణరెడ్డి.
– సాక్షి, చిత్తూరు

తమిళ జాలర్ల చొరబాట్లను నివారిస్తాం


మాట్లాడుతున్న ఆర్సీ నాయక్

విడవలూరు: ఏటా చేపల వేట విరామం తర్వాత ఆంధ్ర సముద్ర తీరంలోకి తమిళ జాలర్ల చొరబాట్ల నివారణకు చర్యలు తీసుకుంటామని, ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని రాష్ట్ర మత్స్యశాఖ కమిషనర్ ఆర్సీ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం విలేకరులతో మాట్లాడారు. మత్స్యకారులు సముద్రంలో 12 నాటికల్ మైళ్ల వరకు వెళ్లవచ్చని, ఆ తర్వాత సముదం పరిధిలో ఏ రాష్ట్రానికి చెందిన మత్స్యకారులైనా వేట చేయవచ్చన్నారు.అయితే ఈ విషయంలో తమిళ జాలర్లు చొరబడకుండా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని వివరించారు. జిల్లాలోని తీర ప్రాంతాల్లో జెట్టీల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, మత్స్యకారులు చేపలను ఆరబెట్టుకునేందుకు ప్లాట్‌ఫారాలను నిర్మిస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలో మత్స్యకారులకు చెందిన బోట్లకు రాయితీపై డీజిల్ అందడంలేదని విలేకరులు ప్రశ్నించగా, రాయితీ కేవలం రిజిస్ట్రేషన్ ఉన్న బోట్లకు మాత్రమే వర్తిస్తుందని, మిగిలిన వారికి రాయితీ ఉండదన్నారు. మత్స్యకారులకు రాయితీపై డీజిల్‌ను అందించేందుకు రాష్ట్రంలో 30 ప్రైవేట్, 8 ప్రభుత్వ రంగ పెట్రోల్ బంకులను ఏర్పాటు చేశారని వెల్లడించారు.

'కేంద్ర పథకాలకు కొరవడిన ప్రచారం'



ఆత్మకూరులో బీజేపీ నేతల ర్యాలీ

ఆత్మకూరు: కేంద్ర ప్రభుత్వ నిధులతో రాష్ట్రంలో అమలు చేస్తున్న పథకాలను మిత్రపక్షంగా ఉన్న టీడీపీ తనవిగా ప్రచారం చేసుకుంటుండటంతో కేంద్ర పథకాలకు ప్రచారం కొరవడిందని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నపరెడ్డి సురేష్‌రెడ్డి ఆరోపించారు. పట్టణంలోని బీఎస్సార్ సెంటర్ నుంచి ఆర్డీఓ, ఎంపీడీఓ, తహసీల్దార్ కార్యాలయాల వరకు బీజేపీ నాయకులు, కార్యకర్తలు బుధవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ కార్యాలయం వద్ద సురేష్‌రెడ్డి విలేకరులతో మాట్లాడారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రధానమంత్రి, రాష్ట్రపతి చిత్రపటాలను ఉంచాలని చెప్పినా స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం 109 సంక్షేమ పథకాలను దేశ వ్యాప్తంగా అమలు చేస్తోందన్నారు. నెల్లూరు జిల్లాలో మరుగుదొడ్లలో రూ.100 కోట్ల కుంభకోణం జరిగిందని ఆరోపించారు. జన్మభూమి కమిటీల పేరుతో ఇష్టారాజ్యంగా పనులు చేసుకుంటున్నారని, మిత్రపక్షమైన బీజేపీపై వివక్ష చూపుతున్నారని ధ్వజమెత్తారు. అనంతరం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మిడతల రమేష్ మాట్లాడారు. హైలెవల్ కాలువ పనులను పార్టీ నాయకులతో కలిసి త్వరలో పరిశీలించనున్నట్లు తెలిపారు. నడికుడి – శ్రీకాళహస్తి రైల్వేలైన్ పనులకు అధిక ప్రాధాన్యమిచ్చి భూసేకరణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం మరింత చొరవ చూపాలని కోరారు. అనంతరం ఆర్డీఓ, ఎంపీడీఓ, తహసీల్దార్ కార్యాలయాల్లో అధికారులకు రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ చిత్రపటాలను అందజేసి ఏర్పాటు చేయాలని కోరారు. పార్టీ నాయకురాలు విజయలక్ష్మి, అన్నెం శ్రీనివాసులు, మాకిరెడ్డి జనార్దన్‌రెడ్డి, కంచి సుధాకర్‌రెడ్డి, రమణారెడ్డి, హరనాథ్‌రెడ్డి, రామిశెట్టి మోహన్‌బాబు, రోశయ్య, మాధవ్, నారాయణరెడ్డి, మారుతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నేత్రపర్వంగా గ్రామదేవతల ఉత్సవం



అల్లూరు: అల్లూరులో కొలువైన అల్లూరు గంగమ్మ, కళుగోళమ్మ, పోలేరమ్మకు మంగళవారం అత్యంత వైభవంగా తిరునాళ్ల నిర్వహించి గ్రామ దేవతలకు గ్రామోత్సవం చేశారు. అల్లూరు గ్రామస్తుల సహకారంతో, మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో తిరునాళ్లను నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా దర్శనానికి బ్యారికేడ్లను ఏర్పాటు చేశారు.

సంగం ఆనకట్ట పరిశీలన


పరిశీలిస్తున్న ట్రెయినీ కలెక్టర్

సంగం: సంగం ఆనకట్టను ట్రెయినీ కలెక్టర్ మహేష్‌కుమార్ బుధవారం సందర్శించారు. ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కృష్ణమోహన్‌తో కలిసి సంగం ఆనకట్ట జిల్లాలో ఎన్ని లక్షల ఎకరాలకు సాగునీరందిస్తుంది, ఏయే కాలువల మీదుగా ఎంత సాగునీరు వెళ్తుందనే విషయమై చర్చించారు. కనుపూరు కాలువ, నెల్లూరు చెరువుకు వెళ్లే ఎడమ కాలువ, కావలి కాలువలను సందర్శించి కృష్ణమోహన్‌తో మాట్లాడారు. కనుపూరు కాలువ డీఈ అనిల్‌కుమార్‌రెడ్డి, ఏఈ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

తోళ్ల పరిశ్రమపై వ్యతిరేకత


మాట్లాడుతున్న ఏపీఐఐసీ చైర్మన్ కృష్ణయ్య


సమస్యలను తెలియజేస్తున్న పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి

- ▶ అవగాహన సదస్సును రద్దు చేసుకున్న అధికారులు

కోట: కొత్తపట్నం పంచాయతీ వావిళ్లదొరువు వద్ద 537 ఎకరాల విస్తీర్ణంలో రూ.282 కోట్లతో నెలకొలనున్న తోళ్ల పరిశ్రమ(లెదర్ క్లస్టర్)పై ప్రజలు అనుమానాలు వ్యక్తం చేశారు. ఏపీఐఐసీ చైర్మన్ కృష్ణయ్య, గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో కేపీఐఎల్సీ(కృష్ణపట్నం ఇంటర్నేషనల్ లెదర్ కాంప్లెక్స్)పై ప్రజలకు అవగాహన సదస్సును బుధవారం నిర్వహించేందుకు సన్నద్ధమయ్యారు. ప్రజల నుంచి తిరుగుబాటు ఎదురుకావొచ్చని గ్రహించిన అధికారులు జన్మభూమి – మా ఊరు కార్యక్రమంలో భాగంగానే దీన్ని ఏర్పాటు చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో పలు గ్రామాల ప్రజలు ఏకమై అవగాహన సదస్సును అడ్డుకున్నారు. పరిశ్రమలను స్వాగతిస్తాం.. కానీ తోళ్ల పరిశ్రమపై ప్రజలకు ఉన్న అనుమానాలను తొలగించాలని కోరారు. పదేళ్ల పోరాటంతో తోళ్ల శుద్ధి కర్మాగారాన్ని ఇక్కడికి రాకుండా అడ్డుకోగలిగామని, ఇప్పుడు పర్యావరణానికి హాని కలిగించని రీతిలో బూట్ల పరిశ్రమను స్థాపిస్తామంటున్నారన్నారు. సీఎం చంద్రబాబు శంకుస్థాపనకు వస్తారనే వదంతులు జోరుగా వినిపిస్తున్నా, స్థానికులకు ఎలాంటి సమాచారం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. లిడ్‌క్యాప్, నిడ్‌క్యాప్ సంస్థల ప్రతినిధులు రాకపోవడాన్ని పేర్నాటి తప్పుబట్టారు. కేపీఐఎల్సీ జీఎం సంజీవరావు నుంచి స్పష్టత లేకపోవడం అధికారులను సైతం అయోమయానికి గురి చేసింది. 15 వేల ఉద్యోగాలంటున్నారు.. కృష్ణపట్నం పోర్టులో తమ ప్రాంతానికి చెందిన వారెంత మందికి ఉద్యోగాలిచ్చారో చెప్పాలని ప్రశ్నించారు. జీవనాధారం చూపించాలని.. భూములకు నష్టపరిహారం ఎంత ఇస్తారో ముందుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. పరిశ్రమలో తయారీ విధానం, రసాయనాల వాడకం, నీటి వినియోగం, తోళ్లశుద్ధిపై ప్రజలకు ఉన్న అనుమానాలను నివృత్తి చేశాకే అవగాహన సదస్సును పెట్టాలని ఖరాఖండీగా చెప్పారు. గూడూరు ఎమ్మెల్యేను సైతం పరిశ్రమ ప్రతినిధులు తప్పుదోవ పట్టించారని పేర్నాటి ఆరోపించారు. ఏపీఐఐసీ చైర్మన్ కృష్ణయ్య జోక్యం చేసుకొని స్థానికులు లేవనెత్తిన అంశాలను పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. అవగాహన సదస్సును వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. గూడూరు ఆర్డీఓ అరుణ్‌బాబు, తహసీల్దార్ రాజ్యలక్ష్మి, జెడ్పీటీసీ ఉప్పల ప్రసాద్‌గౌడ్, ఎంపీడీఓ బ్రహ్మయ్య, గూడూరు డీఎస్పీ రాంబాబు, వాకాడు సీఐ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

పోర్ట్ కం షిప్‌యార్డ్ సాధనే లక్ష్యం

- రౌండ్ టేబుల్ సమావేశంలో సంఘాల ఏకాభిప్రాయం

కావలి: కావలి పరిసర ప్రాంతాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు రామాయపట్నం పోర్ట్ కం షిప్ యార్డ్ ఒక్కటే మార్గమని పలువురు ప్రజా సంఘాల నాయకులు అభిప్రాయపడ్డారు. దాని సాధనే లక్ష్యంగా కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని సంఘాలు ఏకాభిప్రాయంతో తీర్మానం చేశాయి. స్థానిక డీకే కమ్యూనిటీ హాలులో బుధవారం 20 ప్రజా సంఘాలకు చెందిన బాధ్యులు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఏపీ టెక్స్‌టైల్స్ ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ తన్నీరు మాల్యాద్రి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలు అంశాలు చర్చించారు. పోర్ట్ కం షిప్ యార్డ్‌ను ప్రభుత్వం నిర్మిస్తే వచ్చే అవకాశాలు, సాధనకు చేయాల్సిన పోరాటాలు గురించి అభిప్రాయాలను వ్యక్తం చేశారు. సమావేశంలో ఏఐటీయూసీ ప్రతినిధి దామా అంకయ్య, మాల మహానాడు ప్రతినిధి కుందుర్తి శ్రీనివాసులు, సీపీఐ ప్రతినిధి డేగా సత్యనారాయణ, సీపీఎం ప్రతినిధి పసుపులేటి పెంచలయ్య, అశ్లీల ప్రతిఘటన వేదిక ప్రతినిధి చాకలికొండ శారద, వ్యవసాయ కార్మిక సంఘం ప్రతినిధి ఎం.బాలకోటయ్య, ఏపీడీఆర్ ప్రతినిధి బి.మాల్యాద్రి, సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ ప్రతినిధి కరవది భాస్కర్, లోక్‌సత్తా ప్రతినిధి ఎం.మాలకొండారెడ్డి, రైతు కూలీ సంఘం ప్రతినిధి బలిజేపల్లి వెంకటేశ్వర్లు, సీఐటీయూ మల్లికార్జున, ప్రజామిత్ర మండలి ఫౌండేషన్ ప్రతినిధి కనుపూరి భాస్కర్‌రెడ్డి, దివ్యాంగుల సంఘం ప్రతినిధి నిస్సంగి రవినాయుడు, మదర్‌థెరిసా అసోసియేషన్ ప్రతినిధి శ్యాంసన్, ఏఐఎస్‌ఎఫ్ ప్రతినిధి వై.మధు, ఇతర సంఘాలకు చెందిన రసూల్, దొడ్ల మనోహర్‌రెడ్డి, ఆర్.కోటిరెడ్డి, చేవూరు వరప్రసాద్ పాల్గొన్నారు.



రౌండ్ టేబుల్ సమావేశం జరుగుతున్న దృశ్యం

ఏం చేయాలంటే..

- మెట్ట ప్రాంతమైన కావలిలో పోర్ట్ నిర్మిస్తే ప్రైవేట్, ప్రభుత్వ రంగ పరిశ్రమలు ఏర్పాడుతాయి. విద్యార్థులకు ఉద్యోగ, కూలీలకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి.
- ప్రజాప్రతినిధులను కలిసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వినతులు పంపేలా చేయాలి.
- మున్సిపాలిటీ, మండల ప్రజా పరిషత్‌లు, గ్రామ పంచాయతీల చేత తీర్మానాలు చేయించి ప్రభుత్వానికి చేర్చాలి.
- వివిధ స్థాయిల్లో అధికారులకు విజ్ఞాపన పత్రాలు అందజేయాలి.
- పోర్ట్ కం షిప్ యార్డ్ గురించి మినీ బుక్‌లెట్ ప్రచురించి దీని ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేయాలి.
- వాల్‌పోస్టర్లు, కరపత్రాలు, వీడియోలు రూపొందించి విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి.
- అన్ని రాజకీయ పార్టీల మద్దతును కూడగట్టాలి. కలిసొచ్చే పార్టీలతో కలిపి ఉద్యమ కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలి.
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి పోర్ట్ కం షిప్ యార్డ్ నిర్మాణానికి సానుకూల ప్రకటన వెలువడే వరకు అవిశ్రాంత పోరాటాలకు సిద్ధంగా ఉండాలి.

అండగా ఉంటా : ఎమ్మెల్యే గౌతమ్‌రెడ్డి

సంగం: మండలంలోనిగాంధీజనసంగం వాసులకు తాను అండగా ఉంటానని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి గౌతమ్‌రెడ్డి భరోసా ఇచ్చారు. బుధవారం ఆయన వంగల్లులో జన్మభూమి సభకు వెళుతూ గాంధీజనసంఘంలో ఆగారు. ఈ సందర్భంగా మహిళలు గ్రామంలోని టీడీపీ నాయకుడు ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. మంచినీరు సక్రమంగా రావడం లేదన్నారు. వీధి దీపాలు లేవని, డ్రెయినేజీ అస్తవ్యస్తంగా ఉన్నా సర్పంచ్ పట్టించుకోవడం లేదని వాపోయారు. పండుగ చేసుకోవాలన్నా భయంగా ఉందని, నలుగురం మాట్లాడుకున్నా అక్రమ కేసులు పెట్టి భయాందోళన బెదిస్తున్నారంటూ యువకులు ఆవేదన వ్యక్తంచేశారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే ప్రతిపక్షంలో ఉన్నామని, అధికార పార్టీ నాయకులు వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదన్నారు. సమస్యలపై కలెక్టర్‌తో మాట్లాడుతానని చెప్పారు. అక్రమ కేసులు, నాయకుల దౌర్జన్యాలపై ఎస్పీ రామకృష్ణకు నివేదిక సమర్పిస్తానని చెప్పారు.



మల్లి మస్తాన్‌బాబు తల్లి సుబ్బమ్మకు నమస్కరిస్తున్న ఎమ్మెల్యే గౌతమ్‌రెడ్డి

బాగున్నావా అమ్మా..

బాగానున్నావా అమ్మా అంటూ పర్వతారోహకుడు మల్లి మస్తాన్‌బాబు తల్లి సుబ్బమ్మను గౌతమ్‌రెడ్డి పలకరించారు. మల్లి మృతిచెందిన తర్వాత ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేరాయా అని ఎమ్మెల్యే ప్రశ్నించగా ఆమె అధికారులు, ప్రజాప్రతినిధులు తమను మరచిపోయారని వాపోయింది. రెవెన్యూ అధికారులు పడమటి పొలంలో వివాదంలో ఉన్న రెండెకరాల భూమిని ఇచ్చి మరింత ఇబ్బందుల్లోకి నెట్టారని, ఏ ఒక్కరూ ఆదుకోలేదని ఆవేదన వ్యక్తంచేసింది. దీంతో ఆయన కలెక్టర్‌తో మాట్లాడి భూమి అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కంటాబత్తిన రఘునాథరెడ్డి, బాలకృష్ణారెడ్డి, నాయకులు మానికల చందు, అమాస ప్రసాద్, శ్రీధర్, నేతలు మదన్‌మోహన్‌రెడ్డి, పెంచలరెడ్డి, బాలచంద్రారెడ్డి, ఫణి, రాము, కరిముల్లా పాల్గొన్నారు.

కురుగొండ్లను ఓడించడం తథ్యం

- భారీ మెజార్టీపైనే దృష్టి
- జెడ్పీచైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి

వెంకటగిరి: ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణను ప్రజలతో పాటు ఆయన సొంత పార్టీ నేతలు ఓడించండం తథ్యమని జెడ్పీ చైర్మన్, నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి తెలిపారు. స్థానిక తెలుగుగంగ అతిథిగృహంలో బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తనను వెంకటగిరిలో పోటీచేయాలని రామకృష్ణ విసిరిన సవాల్‌ను స్వీకరిస్తున్నానన్నారు. రేపే రాజీనామా చేసి ఎన్నికలకు వెళ్లినా, లేదా 2019 ఎన్నికల్లో ఆయన టీడీపీ టికెట్ తెచ్చుకోగలిగినా తాను వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా పోటీకి సిద్ధమన్నారు. తాము గెలుపు కంటే మెజార్టీపైనే దృష్టి సారించామన్నారు. మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు చేసినట్లు చెప్పగలరా అని ప్రశ్నించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో గైనకాలజిస్ట్‌ను ఏర్పాటుచేసుకోలేని పరిస్థితి ఉందన్నారు. ఎస్‌ఎస్ కెనాల్‌ను నిర్వీర్యం చేశారన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వెంకటగిరి ప్రజలదాహార్తిని తీర్చేందుకు రూ.72 కోట్లతో సమ్మర్‌స్టోరేజీ ట్యాంక్‌ను మంజూరు చేశారన్నారు. ఆ ట్యాంక్ నిర్వాహణను పట్టించుకోకుండా గాలికొదిలేస్తే తాను రెండుసార్లు పరిశీలించి అక్కడి దుస్థితిని జిల్లా ఉన్నతాధికారుల దృష్టి తీసుకెళ్లానని తెలిపారు. తన తండ్రి సుందరరామిరెడ్డి పేరు ఉచ్చరించే అర్హత కురుగొండ్లకు లేదన్నారు. రైల్వే కాంట్రాక్టర్ నుంచి రూ.5 కోట్లు డిమాండ్ చేసిన విషయాన్ని ఆ కంపెనీ కార్యదర్శి విలేకరుల సమావేశం పెట్టి చెప్పారని, ఆ విషయం మీడియా చానల్స్‌లో రాలేదా అని ప్రశించారు. ఎమ్మెల్యే అవినీతిపై పేర్లతో సహా రికార్డులను బయట పెట్టే రోజు వస్తుందన్నారు. కైవల్యానది పనులకు 9 శాతం లెస్ వేశారని, ఆ పని లో 15 శాతం లెస్‌తో చేసే కాంట్రాక్టర్లు ఉన్నారన్నారు. సమావేశంలో జెడ్పీ వైస్‌చైర్మన్ పొట్టేళ్ల శిరీష, వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ జి.ఢిల్లీబాబు, నెమళ్లపూడి సురేష్ రెడ్డి, చేనేత విభాగం జిల్లా అధ్యక్షుడు నక్కా వెంకటేశ్వరరావు, జిల్లా సహాయ కార్యదర్శులు చిట్టేటి హరికృష్ణ, సాయినాయుడు, తోటగిరిరెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చైర్మన్ బొమ్మిరెడ్డి

రేపు 'జగనన్న కోసం' సదస్సు

- యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు రూప్‌కుమార్‌యాదవ్



మాట్లాడుతున్న రూప్‌కుమార్‌యాదవ్

నెల్లూరు(సెంట్రల్): నెల్లూరులో ఈనెల 5వ తేదీన 'జగనన్న కోసం' పేరుతో యువజన సదస్సు నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు పి.రూప్‌కుమార్‌యాదవ్ తెలిపారు. నెల్లూరులోని మాగుంట లేఅవుట్‌లో ఉన్న వైఎస్సార్ సీపీ జిల్లా కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరుల సమవేశంలో కార్యక్రమ వివరాలను వెల్లడించారు. ఈనెలలో జిల్లాలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాసంకల్ప యాత్ర ఉందన్నారు. ఇందులో భాగంగా యువతతో ప్రత్యేక సదస్సు నిర్వహించడం జరుగుతుందన్నారు. టీడీపీ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి యువత అన్ని విధాలా మోసపోయిందన్నారు. ఉద్యోగాలు రాక వారు పడుతున్న ఇబ్బందులు, ఇతర సమస్యలపై చర్చించి వైఎస్ జగన్ దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి నెల్లూరు, తిరుపతి, ఒంగోలు ఎంపీలు మేకపాటి రాజమోహన్‌రెడ్డి, వెలగపల్లి వరప్రసాద్, వైవీ సుబ్బారెడ్డి, జిల్లా ఇన్‌చార్జి సజ్జల రామకృష్ణారెడ్డి, నెల్లూరు పార్లమెంట్, తిరుపతి పార్లమెంట్ జిల్లాల అధ్యక్షులు, ఎమ్మెల్యేలు కాకాణి గోవర్ధన్‌రెడ్డి, కిలివేటి సంజీవయ్య, గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని, నగరి ఎమ్మెల్యే ఆర్‌కే రోజా, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు జక్కంపూడి రాజా, జిల్లాకు చెందిన వైఎస్సార్ సీపీ ప్రజాప్రతినిధులు పాల్గొంటారన్నారు. యువత కార్యక్రమానికి హాజరుకావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో యువజన విభాగం నాయకులు బెజవాడ మేఘనాథ్‌సింగ్, కలువ బాలశేఖర్‌రెడ్డి, మంగళపూడి శ్రీకాంత్, గంధం సుధీర్‌బాబు, వంగాల శ్రీనివాసులురెడ్డి, కడివేటి చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

సీఎంఆర్ చందన మలేసియా విజేత కమలేష్



కారు విజేత కాకాణి ఏంజెల్‌కు కారు కీ అందజేస్తున్న దృశ్యం

నెల్లూరు(బృందావనం): చందన, సీఎంఆర్ అమేజింగ్‌సేల్ న్యూఇయర్ బంపర్‌డ్రాను నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి బుధవారం రాత్రి తీసి నరుకూరుకు చెందిన ఎన్.కమలేష్‌ను మలేసియా ట్రిప్ విజేతగా ప్రకటించారు. వీక్లీ డ్రాను మాజీ ఎమ్మెల్యే ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి తీసి నెల్లూరు శాంతినగర్‌కు చెందిన సీహెచ్ రిషిగ్రేస్‌ను మోటార్‌బైక్ విజేతగా ప్రకటించారు. డైలీ డ్రా, ఎనిమిది గృహోపకరణాల డ్రాను హెచ్‌డీసీ చైర్మన్ చాట్ల నరసింహారావు తీసి విజేతల పేర్లను వెల్లడించారు. క్రిస్మస్ బంపర్ డ్రా కారు విజేత కాకాణి ఏంజల్‌కు అతిథులు కారును అందజేశారు. డైలీ డ్రా విజేతలు 50 మందికి మైక్రోఓవెన్, గ్రైండర్, డిన్నర్‌సెట్, మిక్సీ, గ్లాస్‌టాప్ స్టౌ, ఇండక్షన్ స్టౌ, రైస్‌కుక్కర్, కీపాన్‌కుక్కర్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నుడా చైర్మన్ మాట్లాడుతూ 22 సంవత్సరాల క్రితం నెల్లూరులో స్థాపించిన చందన, సీఎంఆర్ సంస్థలు నాణ్యమైన వస్త్రాలు, బంగారం ఇవ్వడమే కాకుండా ప్రజల అవసరాలకు ఉపయోగపడే గృహోపకరణాలు, కార్లు, మోటార్‌బైక్‌లు బహుమతులుగా అందజేయడం అభినందయనీయన్నారు. కార్యక్రమంలో సీఎంఆర్ చందన అధినేత మావూరి శ్రీనివాసరావు, రాజీయాడ్స్ అధినేత మోపూరు పెంచలయ్య, వాసు, శైలేష్ పాల్గొన్నారు.

11న మెగా రుణమేళా

నెల్లూరు రూరల్: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జన్మభూమి– మా ఊరు కార్యక్రమంలో భాగంగా ఈనెల 11వ తేదీన ఆయా మండల, మున్సిపల్ కేంద్రాల్లో మెగా రుణ మేళాను నిర్వహించనున్నట్లు బీసీ కార్పొరేషన్ ఈడీ డి.వెంకటస్వామి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో జిల్లా, మండల, బ్యాంకు అధికారులు పాల్గొని రుణ మంజూరులో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తారన్నారు. రుణాలు మంజూరైన లబ్ధిదారులు ఆయా బ్యాంకులకు వెళ్లి డాక్యుమెంటేషన్ ప్రక్రియను పూర్తి చేసుకుని మేళాకు హాజరుకావాలని కోరారు. అలాగే మేళాలో సంచార జాతుల రుణ మంజూరు లబ్ధిదారుల ఎంపిక నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.

చితికిపోయాం భయ్యా



'భయ్యా.. ఢిల్లీలో చదువుకుంటూ రంజాన్ సెలవులకు ఇంటి కొచ్చా. స్కూటర్‌లో వెళుతూ యాక్సిడెంట్ అయ్యింది. కొన్ని రోజులకు ఇన్‌ఫెక్షన్ అని రెండు కాళ్లపై ఉన్న చర్మం తీసేశారు. బెంగళూరులో ఇప్పటికే ఆస్పత్రులకు రూ.5 లక్షల వరకు ఖర్చు పెట్టేశాం. ఆరోగ్యశ్రీకార్డు చూపిస్తే పనిచేయదని చెప్పినారు. మా అమ్మానాన్న డబ్బులు ఖర్చుపెట్టి చూపించే పరిస్థితి లేదు. ఆదుకోండి..భయ్యా' అంటూ చింతపర్తికి చెందిన ఇర్ఫాన్‌ఖాన్ జననేతకు విన్నవించారు. – చిత్తూరు అర్బన్

డైరీ ఆవిష్కరణ



వైఎస్సార్ టీచర్స్ ఫెడరేషన్ డైరీని వాయల్పాడు మండలం బీద వాండ్లపల్లెలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆవిష్కరించారు. ప్రజా సంకల్పయాత్రలో భాగంగా అటువైపు పాదయాత్రగా వెళ్తున్న జగనన్నను టీచర్స్ ఫెడరేషన్ నాయకులు కలిశారు. డైరీ ఆవిష్కరించాలని కోరారు. అనంతరం హెల్త్‌కార్డ్, సీపీఎస్ విధానం వంటి పలు సమస్యలను జననేత దృష్టికి తీసుకొచ్చారు.

– సాక్షి, చిత్తూరు

ఇండ్లు, పింఛన్లు ఇవ్వలేదు సామీ



వాయల్పాడు మండలం యక్కవాండ్ల పల్లెకి చెందిన వృద్ధులు పాదయాత్రలో జగన్ మోహన్‌రెడ్డిని కలిశారు. అన్ని అర్హతలున్నా పింఛన్లు, ఇండ్లు ఇవ్వకుండా ప్రభుత్వం తమను వేధిస్తోందని ఫిర్యాదు చేశారు. పేదలందరికీ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు.

– సాక్షి, చిత్తూరు

'ఆయుష్షు' పోయండి



'సారూ.. ఆయుష్షు వైద్య విభాగంలో స్వీపర్ కమ్ నర్సింగ్‌గా పనిచేస్తున్నాం. మా సెంటర్‌లో డాక్టర్ చనిపోతే ప్రభుత్వం ఆ పోస్టును భర్తీ చేయలేదు. పైగా డాక్టర్ లేనందున మీకింక పనిలేదని చెబుతా ఉండారు. నెలకు రూ.6,700 వేతనంతో పనిచేస్తా ఉండాం. రెండేళ్లుగా జీతాలు కూడా ఇవ్వలేదు' అంటూ ఎర్రావారిపాళెం ఆయుష్ డిస్పెన్సరీలో పనిచేస్తున్న గిరిబాబు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి విన్నవించారు. పీలేరు నియోజకవర్గం చింతపర్తి వద్ద ప్రజాసంకల్పయాత్రలో జననేతకు వినతిపత్రం అందచేశారు.

– చిత్తూరు అర్బన్

మా బతుకుల్లో వెలుగు లేదన్నా..



పలమనేరు: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి మరణంతో తమ బతుకుల్లో వెలుగు లేకుండా పోయిందని కలికిరి మండలంలోని పలువురు మైనారిటీలు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి విన్నవించారు. మైనారిటీల తరపున న్యామతుల్లా మాట్లాడుతూ గతంలో వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ముస్లింలకు న్యాయం జరిగిందన్నారు. నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించడంతో ఎన్నో పేద కుటుంబాలకు మేలుజరిగిందన్నారు. పిల్లలు ఉన్నత చదువులు చదువుకున్నారని తెలిపారు. ప్రస్తుతం ఓసీ జాబితాలో ఉండి ఆర్థికంగా కష్టాలు పడుతున్న పఠాన్, సయ్యద్, మొఘల్ కులాలను బీసీ–ఈ జాబితాలోకి చేరిస్తే తమ పిల్లలు బాగుపడుతారని విన్నవించారు.

Praja Sankalpa Yaatra

వినతులు వింటూ..



చింతపర్తిలో సమస్య చెబుతున్న అవ్వ..

- జ'గ'నానందం!



అభిమాన నేత కోసం ఎదురు చూస్తున్న చిన్నారులు

- ప్రగతి సారథి నీవే



మహిళా కండక్టర్ల సమస్యలు తెలుసుకుంటూ..

- పోటెత్తిన అభిమానం



పోటేకులవారిపల్లె వద్ద పార్టీ జెండా ఆవిష్కరణ..

- రాఖీ బంధం



- ఆప్యాయ పలకరింత




చింతపర్తిలో ఆప్యాయంగా పలకరిస్తూ..



అవ్వా బాగున్నావా..



భయ్యా..! ఇవీ మా సమస్యలు



అవ్వా..!

చిత్తూరు జిల్లా కలికిరిలో జరిగిన బహిరంగ సభ వేదికపైకి అ



రైతు బతుకుల్

పాలు ప

నాలుగేళ్ల పాలన

నలిగిపోతున్న రైతన్న

అప్పుల కుప్పే తోడన్నా..

పాడి బతుకుకు దిక్కు లేదన్నా..

జిల్లాలో కర్షకుడి దీన స్థితి చూడన్నా..

అంటున్న.. అన్నదాతకు వెన్నుదన్నుగా నిలుస్తానని..

శ్రమజీవుల ముఖంలో చిరునవ్వు చూస్తానని..

జననేత ఇచ్చిన భరోసా కొండంత ధైర్యాన్నిచ్చింది.

కలికిరి సమీపంలో



చిత్తూరు జిల్లా పీలేరు నియోజకవర్గంలో బుధవారం సాగిన ప్ర



మంచిరోజులొస్తాయ్..



చల్లంగుండు బేటా!



అన్నా..! హ్యాపీ న్యూ ఇయర్



జెండాచేతబట్టి గుర్రంపై యువత స్వాగతం



గండబోయనపల్లె శివారులో పాదయాత్రగా వస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

భిమానుల మధ్య నుంచి వెళ్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



ల్లో...

ంగిస్తా!



మెరిసిన సంతోషం

రాజన్న బిడ్డకు అభివాదం చేస్తున్న స్థానికులు



జాసంకల్ప యాత్రకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు.



ఉరిమిన ఉత్సాహం : చింతపర్తి వద్ద డప్పు కొడుతున్న యువత



DIRECT FINAL YEAR

■**B.Tech, M.Tech, Diploma, B.A,** B.Com, B.Sc, BBA, BCA, MBA, MCA, M.Phil (Part time). Maruthi Academy, Nellore : 93915 60120, 90320 30145. [NA-1243]

■ BA, B.Com, B.Sc, BLIS, BBA, MA, M.Com, MBA, MCA, MLIS, DIP, B.Tech, M.Tech, Ph.D, Yearwise & ఒకేసం.లో కూడా పూర్తి చేసుకొనే అవకాశం. 9030030125, 126. [T-2601]

HOME TUTIONS

■**శ్రీచరణ్ IIT & NEET అకాడమి I to X, Inter** Eamcet, Jee Mains, IIT, NEET, ఇంజనీరింగ్ లకు మీ ఇంటి వద్ద / మా వద్ద సీనియర్లచే ర్యాంకు గ్యారంటీ శిక్షణ. సెల్: 99635 18004. [N-0900661]



■**శ్రీనివాసా కన్సల్‌టెంట్:** ఆదిత్య, వసుధ,విజయ లక్ష్మి, హనుమగిరి, మైపాడు రోడ్డులో ప్లాట్లు, MG బ్రదర్స్, పద్మావతి గ్రీన్ సిటీ, నిర్మల మారుతి, జగదీష్‌లలోప్లాట్లుఅమ్మదలచిన. 90004 34754. [NA-415]

PLOT FOR SALE

■నెల్లూరు రైల్వేస్టేషన్ నుండి 6 కి.మీ దూరంలో మైపాడు బీచ్‌రోడ్డుకు కేవలం 11 మరియు 16 లక్షలకు ఇల్లు నిర్మింస్తున్న మా లే అవుట్‌లో ఓపెన్ ప్లాట్లు మాత్రమే కలవు. 8500303535 [N-0900664]

■నెల్లూరు సిటి పరిధిలో NH-5 దగ్గర పద్మావతి గ్రీన్ సిటి వెనుక భాగములో వెంటనే ఇల్లు కట్టు కొనుటకు అనువైన ప్లా 18 అం॥ 5,49,000లకే ప్లాట్లు కలవు. సెల్: 95734 75039. [N-0900672]

■సంక్రాంతిబంపర్‌ఆఫర్,నగరవనం,స్పోర్ట్స్‌విలేజ్, ఇండస్ట్రీయల్ పార్క్ దగ్గర్లో 16 1/2 అం॥ ప్లాట్ : 1 లక్ష 69 వేలు స్పాట్ రిజిస్ట్రేషన్‌పై 1/4 Kg వెండి ఫ్రీ కొద్ది రోజులు మాత్రమే.సెల్: 88863 04710 [NA-8584]



AYURVEDAM



■శృంగార సమస్య శీఘ్రస్కలనం పలుచని వీర్యం, నరాల బలహీనత, అంగం వంకర & స్తంభించకపోవడం, ఈ సమస్యల కోసం మా గులికలు, క్రీమ్ & ఆయిల్ లింగవర్ధక యంత్రం ద్వారా పరిష్కారం పొందండి. 7539880120 [W-688271]

BUSINESS OFFER

■**Serious Business Opportunity** in the nutritional food & personal care industry, great possibility. For more information : 86868 60772. [N-608227]

■శశిశ్రీ క్యాండిల్స్&అగరబత్తులు,కప్పుసాంబ్రాన్ని తయారి నేర్పించబడును. అచ్చులు, ముడిసరుకులు హోల్‌సేల్ ధరకు అమ్మబడును. తయారు చేసిన వాటిని కొనబడును.9542424959, 7097835856. [T-0890834]

■25 సం॥లు సేవ అనుభవంగల సంస్థ నందు ప్రాంచేజీలను ఆహ్వానించడమైనది. మార్కెటింగ్ లీడర్స్, MLM, మెడికల్ రిప్రజెంటివ్స్ అందరూ అర్హులే. ఫోన్ : 90595 70248, 70138 06451 [V-740]

పుట్ట గొడుగుల పెంపకం మష్రూమ్స్ డీలర్‌షిప్

■పుట్టగొడుగుల పెంపకం ద్వారా ఇంటిలో గంట పనిచేస్తూ అధిక ఆదాయం. శిక్షణ ఇచ్చి పుట్టగొడుగులు మేమే కొంటాం మష్రూమ్ విత్తనాలు(స్పాన్) లభించును. నోట్ : ఫంక్షన్లకు, మష్రూమ్ సప్లైయ్ చేయబడును.మష్రూమ్స్ అమ్ముటకు డీలర్స్ కావలెను.సంప్ర: 9966158007 [C-699311]

FOR SALE

■ఏరేటర్స్ అమ్మబడును. Futi Aerators మంచి రన్నింగ్ కండిషన్‌లో ఉన్న 50 ఏరేటర్స్ అమ్మబడును. సంప్ర: 90329 01744, 79819 34447. [N-861193]

GOLD FINANCE



■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి. ✆ 93460 30358 [B-6126]

■బంగారం బ్యాంకులలో, ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టుపెట్టిన బంగారం విడిపించి ఈ రోజు మార్కెట్ ధరకు కొనబడును. ✆ 7993635688 [G-627]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి. ✆ 91606 90477 [B-6127]

■**Gold Netic** బంగారం బ్యాంకులో, తాకట్టు సంస్థలలో ఉన్నది విడిపించి కొత్తబంగారం ధరకు కొనబడును.మరియు గిఫ్ట్‌కూపన్ ద్వారా బహుమతులు గలవు. ✆ 96427 96420, 96427 96421 [O-617701]

బంగారం కొనబడును

■బ్యాంక్, ఫైనాన్స్ కంపెనీలలో కుదువ పెట్టిన బంగారం విడిపించి కొనబడును. గ్రా॥ ధర రూ.2900/- వివరాలకు సంప్ర: 939839489, 9700312405 [T-6960]

HEALTH CARE



■Dr. I.LN Reddy MD (Neuro, Psy) త్రాగుడు, గుట్కా మాన్పించబడును. నరముల బలహీనత, సెక్స్ బలహీనతలకు ప్రత్యేక చికిత్స. విజయ క్లినిక్, నెల్లూరు. సెల్: 89780 78377. [NA-6717]

WEIGHT LOSS

■**5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG** ల బరువు, చేతులు, తొడలు, పొట్ట సైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళ నొప్పులు తగ్గుతాయి. ఫోన్: 7207923770. [HA-15093]

YOGA

■**రాబోయే నూతనసంవత్సరంసందర్భంగా 50% రాయితీతో:** బరువుపెరగడం దానితోకూడుకున్న ఆరోగ్యసమస్యలు,మోకాళ్ళనొప్పి,నడుమునొప్పి, తలనొప్పిమొదలగుసమస్యలకునిపుణులైనప్రకృతి వైద్యులతో నారాయణయోగా ప్రకృతివైద్యం పొగతోటలోని మాహాస్పిటల్‌నందు లభ్యమవుతాయి.వివరాలకుచిరునామా:సండేమార్కెట్,సుబ్రమణ్యస్వామిగుడివెనుక, ఇస్కాన్‌టవర్స్, 2వ ఫ్లోర్ నెల్లూరు. 89856 97124, 0861-2337433. [NA-7165]

MARRIAGE SERVICES



■రెడ్డి & రెడ్డి మ్యాట్రిమోని. రెడ్డి కులం వధూ వరులకు, మొదటి, రెండవ వివాహ సంబంధములు కుదుర్చబడును. (రిజిస్ట్రేషన్ ఫ్రీ). సంప్ర: 94928 81972. [N-0900975]

■యాదవవివాహపరిచయవేదిక:తేది:05.01.2018 వేధిక:టౌన్‌హాలు,నెల్లూరు.సమయం9 AM -1PM ఫోటో, బైయోడెటాతో రావలెను. ఫీజు: 1000/- సుందరయ్య యాదవ్, సెల్: 99497 12838. [NA-3750]



■Wanted: Marketing Executives Qualification.Inter Degree.OfficeAssistant10th or Inter. Sree Gayathri Enterprises, Gayathri Nagar, Nellore .Ph:9440140635,0861-2330635. [NA-8591]

■**Wanted PRO's** (2 Nos) (Male) Front Office Executive (Female) (1,No) Pharmacist (Male) (1, No) Contact: Cell: 93462 39239 [N-0900671]

■**Wanted Exp-Faculties** to teach M.S.Office & Computer Hardware. Preference for MCA & MBA Faculties. Contact: Cell: 98661 11223 [N-0900668]

■**Wanted Experienced Facultes for** Tailoring, Beautician, M.S. Office, Java, Hardware, Logistics, Banking Course. Contact: 95153 87424. [N-608237]

■**Need House Keeping Supervisors** With mum One Year Experience. Contact : 80191 92255. [N-608236]

■ Part/Full time online computer Jobs. Just Typing words. Earn 6000/- to 15500/- P.M. Daily Payments. Cell: 9100358988, Nellore [NA-8574]

■**Wanted Lady Teachers for K.G.** Classes, Primary Classes and Study Teachers. Contact: 90000 55135. [NA-8522]

■ **Newly Started MNC Company** Need 20 Marketing Executives Good Earnings with Free Room Age Below 28 (Males) ✆ 90103 68502 [B-0211]

■**Wanted Fresh Graduates Male Below 25** Fluent in English for Post of Medical Rep Salary + Allowances Rs. 18000. Contact: 92464 21550, 98490 91550. [NA-8587]

■**Wanted** Young Enthusiastic Computer Professianals with MCA/B.Tech.M.Sc (co mp) with good technical skills for crea tive work on Youtube etc., Nature of work will be Multitasking of works realated to Com puters & Opportunity to learn rare skills needed for our Hospital. Part time/Full time/ Housewives (Work from Home) can also contact. Only Passionate willing to learn with right attitude & advan cing their career along with earning are preferred. Cont: Dr. Andal Lakshmi Ferti lity clinic, Near S2 Cinema Theatres, Pogathota, Nellore. Ph: 99088 54316, 0861-2328914 [NA-614]

■Wanted Lady Accountant with Right Attitude with Knowledge of Accounts & Experience. Qualification: B.Com/Any Degree with Knowledge of Computers and Tally Necessary. Salary According to skills & experience. Cont: Dr. Andal Lakshmi Fertility Clinic, Near S2 Cinema Theatres, Pogathota, Nellore. Ph: 99088 54316, 0861-2328914 [NA-614]

■**ఫెయిత్ డా॥ రమణి B.P.T, MIAP 10th వరకు** చదివినఅమ్మాయిలు,అబ్బాయిలు,ఆయ ఫిజియో అసిస్టెంట్స్‌గాకావలెను.మధురస్వీట్స్‌ఎదురువీధి, బృందావనం, నెల్లూరు-1, సెల్: 92464 65433. [NA-8579]

■**నెల్లూరులోని ప్రముఖ కంపెనీలలో ఉద్యోగాలు** కలవు. 7th to PG Pass / Fail, ITI, Hotel Management etc., Driving Licence ఉండాలి. ఫోన్: 9160949059. [N-608228]

■**A.P.లో నెం.1 సంస్థగా కొనిసాగుతున్న SP** సంస్థ నందు పర్మినెంట్‌గా పని చేయుటకు 7 th నుండి ఏదేని డిగ్రీ చేసిన 25 సం॥లోపు యువతీ, యువకులు కావలెను. సెల్: 82970 63382. [N-0900656]

■**A.P. లో నెం 1 గా కొనసాగిపోతున్న S.W.** సంస్థ నందు ఉద్యోగాలు 10th to Degree 25 సం॥ లోపు యువకులు కావలెను. జీతం: 10,000/- సంప్ర: 83285 88636. [N-0900973]

■**A.P. లో నెం 1 గా పేరుపొందిన Govt** కల్గిన HPI కంపెనీలో 10th any Degree. P/F స్త్రీ/ పులకు జాబ్ కలవు. రూం ఫ్రీ. భోజన వసతి. జీ: 8 వేలు to 12 వేలు. 86397 39991. [N-608234]

■**ప్రముఖConsultancyనందుTely Calling** & Marketing విభాగంలో పని చేయుటకు డిగ్రీ చదివిన యువతి, యువకులు కావలెను. సంప్ర: 89854 71382. [N-608235]

■ప్రముఖ రియల్ ఎస్టేట్ నందు పనిచేయుటకు రిసెప్షనిస్ట్ టెలీకాలర్స్, అకౌంటెంట్, C.R.O, P.R.O సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ డిగ్రీ, జీతం: 6వేలు- 15వేలు. ఫోన్:9492357386 [NA-8573]

■**శ్రీజమహిళ మిల్క్‌ప్రొడ్యూసర్ కంపెనీ తిరుపతి.** నెల్లూరుటౌన్‌లలోపనిచేయుటకుఅనుభవముగల మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ P/F కావలెను. అర్హత: 10thఆపైన.సెల్:99487 45057, 80080 47049. [NA-9862]

■**Wanted Lady Teacher to Teach VI** to X Hindi P.S. 1st Class Teach and also Lady Warden. వ్యాన్ డ్రైవర్ కావలెను. సెల్: 99896 86189. [NA-8590]

■**Max Company నందు ఉద్యోగవకాశములు:** అర్హత:10th ఆపైన.వయస్సు: 23సం॥ పైన. స్త్రీ / పు॥ లకు గృహిణులకు & రిటైర్డ్ అయిన వారికి ప్రాధాన్యత. జీతం: 10,000/-. 94903 28129. [NA-7197]

■ప్రముఖ రియల్ ఎస్టేట్ ఆఫీసు నందు పని చేయుటకు ఆయా, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, టీమ్ లీడర్స్, టెలీకాలర్స్ కావలెను. MGB మాల్ వెనుక, దర్గామిట్ట. సెల్: 98493 79009. [NA-8585]

■మా సంస్థ నందు పని చేయుటకు, సూపర్‌వైజర్స్, డేటా ఎంట్రీ ఆపరేటర్స్, రిసెప్షనిస్ట్ కావలెను. అర్హత: ఇంటర్ ఆపైన. ఫోన్: 89776 64451, 80999 44495. [NA-8588]

■ఏ బాదరబంధీలేని ఆడమనిషి ఇంట్లోనే ఉండి ఇంటి పని, వంటపని చేయుటకు కావలెను. సంప్రదించండి: సెల్: 98666 11832. [NA-8586]

■ మీ ఇంటి వద్దనే ఉంటూ చేతి వ్రాత ద్వారా ప్రతివారం అధిక ఆదాయం, (అందరూ అర్హులే) సంప్రదించండి: మధు సాయి సర్వీసెస్. 7097286312, 7097286317. [H-695926]

■జిల్లాలో సూర్య కంపెనీ (Govt.Rgd) ఆఫీస్‌లలో ASM, TL, BM జాబ్ చేయుటకు యువతీ యువకులు కావలెను. Q: 7th, 10th, ITI, డిప్లొమో (P/F). A: 17 to 25. నోఫీజు, రూంఫ్రీ. 95503 80654, 85230 91002. [R-0980640]

■ తిరుపతిలోని ప్రముఖ మెన్స్ సెలూన్‌లో పనిచేయుటకు హేర్ కటింగ్, బ్యూటీషన్‌పై అనుభవం ఉన్నవారు కావలెను. ✆ 9966608822, 9533333613 [T-881999]

■ప్రముఖ Ltd కంపెనీలో పనిచేయుటకు సూపర్‌వైజర్లు, టీంలీడర్స్, ఇన్‌ఛార్జెస్, హెల్పర్స్, ప్యాకర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం + రూం+భోజనం ఫ్రీ. Age : 18 to 35 సం॥. PH: 91005 93970,79976 63565. [V- 6164]

■శుభలక్ష్మి ఉత్పత్తులు మార్కెటింగ్ చేయుటకు ఎగ్జిక్యూటివ్స్-3 కావలెను. MBA వారికి ప్రాధాన్యత. ఉ॥ 11 నుండి 12 గం॥లోపు సంప్ర: మహాలక్ష్మి ట్రేడర్స్, B.Ed కాలేజి ఎదురుగా, నెల్లూరు. 92478 88909. [N-608238]

■ప్రముఖ బ్రాండెడ్ అప్పడాలు డోర్ టు డోర్ సేల్స్ చేయుటకు 40 సం॥లోపు మహిళలు కావలెను. జీతం : 7000 + ఇన్సెంటివ్స్ + భోజనం. సంప్రదించండి: 91607 03032, 70937 62174. [N-0900976]

■**SBILifeInsuranceకిఅడ్వైజర్స్‌కావలెను.**నెలకు రూ.30,000/-సంపాదించండి.ఉద్యోగ,విదేశీయానవకాశం. అ: ఇంటర్/డిగ్రీ, వ: 30 సం॥ పైబడి Stifend Rs. 1000x3 Months. 99898 08871. [NA-8589]

■కొత్తగాప్రారంభించిన మా 2వ బ్రాంచిలో జాబ్ చేయుటకు 28 మంది స్త్రీ/ పులు కావలెను. జీతం: 9600+DA4200+ ఫ్రీ రూం, అ:7th to డిగ్రీ. సింధూప్రమోషన్స్,నవాబుపేట,పత్తివారి స్కూల్ ప్రక్కన, నెల్లూరు, ✆ 9989349750. [T-0890832]

■**జాబ్ గ్యారెంటి మీ జిల్లాలో** నూతనంగా ప్రారంభించిన కం॥లో సూపర్‌వైజర్లు, టింలీడర్స్, ప్యాకింగ్ బాయ్స్, హెల్పర్లు కావలెను. జీ॥10,000 పైన OT+బోనస్ 2వేలు రూం+మీల్స్ ఫ్రీ సం॥ 9703417043, 8367642170 [C-699302]

■**మీ జిల్లాల్లోని ఏరియాల్లో గల కం॥లకు** సూ॥వైజర్స్, హెల్పర్స్, ప్యాకర్స్, టీమ్‌లీడర్స్ ITI ఆల్‌ట్రేడర్స్ కావలెను. జీతం : 12,600/- OTతో 18000/-,బోనస్ 2500/- రూం+భో॥ ఫ్రీ. ఫోన్ : 99639 80829, 99513 57729. [V- 306]

■ప్రముఖ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో ప్రొడక్షన్ / ఇంజినీరింగ్/ ఫైనాన్స్ & అకౌంట్స్ డిపార్ట్‌మెంట్ లలో పనిచేయుటకు డిప్లొమా(మెకానికల్)/ B.Tech(మెకానికల్)/B.Sc/B.Com). Any Degree విద్యార్హత ఉన్న వ్యక్తులు కావలెను. 91-861 3307013, +91-8613307015, 9100113331. [N-0900570]

■**గన్నవరం, రేణిగుంట, విశాఖపట్నం,** రాజమండ్రి, HYDలో పనిచేయుటకు లోడింగ్ సూ॥వైజర్స్-64, హౌస్‌కీపింగ్ సూ॥వైజర్స్-52, ట్రాలి సూ॥వైజర్స్-48, లోడర్స్ స్త్రీ/పు కావలెను. ఆకర్షణీయమైన జీతం. Age:18-35, Q: 7th- డిగ్రీ రూం+మీల్స్ ఫ్రీ. 95423 73962, 95423 27384 [G-551]

■Ltd & MNC కంపెనీలకు జిల్లాలోని మండలాలు వారిగా పని చేయుటకు కంపెని సూ॥వైజర్స్ (34), ఫీల్డ్ ఆఫీసర్స్-27, ఇన్‌చార్జెస్-19, ప్యాకర్స్-43, స్త్రీ/పు కావలెను. ఆకర్షణీయమైన జీతం. Age: 18-35, Qul: 7th-డిగ్రీ. Ph: 9133611487, 8096801953 [G-550]

■వెంటనే కావలెను. మీ జిల్లాలో గల HPL కంపెనీ నందు పనిచేయుటకు సూ॥వై, జూ॥అకౌంట్స్, టీం ఇన్‌చార్జ్, టీం లీడర్స్, ITI ఆల్‌ట్రేడర్స్, సెక్యూరిటీ గార్డ్స్, హెల్పర్స్ కావలెను. 10,000/- వేలు ఆపైన రూం+మీల్స్ ఫ్రీ Q: 5th to Any డిగ్రీ.సంప్ర: 99488 50862, 99488 50896 [G-628]

విద్యావ్యవస్థలో మార్పులు తీసుకురావాలి

నెల్లూరు(టౌన్): బట్టీపట్టే విద్యావ్యవస్థలో మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని జెడ్పీ చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి పేర్కొన్నారు. స్థానిక సుబేదారుపేటలోని సెయింట్ జాన్స్ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో గల జవహర్‌లాల్ నెహ్రూ ప్రాంగణంలో బుధవారం 45వ రాష్ట్ర స్థాయి బాలల వైజ్ఞానిక, గణిత, పర్యావరణ ప్రదర్శనలు ప్రారంభమయ్యాయి. తొలుత జ్యోతి ప్రజ్వలన అనంతరం జరిగిన ప్రారంభోత్సవ సభలో రాఘవేంద్రరెడ్డి మాట్లాడారు. రాష్ట్రస్థాయి సైన్స్‌ఫెయిర్‌కు మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, పొంగూరు నారాయణ డుమ్మా కొట్టడం బాధాకరమన్నారు. విద్యార్థులు ఎంచుకున్న రంగాన్ని తల్లిదండ్రులు ప్రోత్సహించాలని, బలవంతంగా వారిపై డాక్టర్, ఇంజినీరింగ్ లాంటి చదువులే చదవాలంటూ ఒత్తిడి తీసుకురావద్దని కోరారు. కార్పొరేట్ వ్యవస్థలో కూడా పిల్లలు ఎంచుకున్న రంగాన్నే ప్రోత్సహించేలా అడుగులేయాలని సూచించారు. పాఠశాల, ఉపాధ్యాయులు బాగుంటే అక్కడ విద్యార్థులు ఎక్కువగా చేరతారని వివరించారు. పిల్లలందరికీ పాఠశాల స్థాయిలోనే ప్లస్ 2 (ఇంటర్) విద్యను అందించాలని కోరారు. కార్పొరేట్ సంస్థల్లో చదివించాలనే మోజు ఎవరికీ లేదని.. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులు తగ్గలేదన్నారు. అనంతరం కలెక్టర్ ముత్యాలరాజు మాట్లాడారు. విద్యార్థులకు ప్రశ్నించేతత్వాన్ని నేర్పించాలని కోరారు. నెల్లూరు నగర ఎమ్మెల్యే పోలుబోయిన అనిల్‌కుమార్‌యాదవ్ మాట్లాడుతూ.. సైన్స్‌పై విద్యార్థులకు ఆసక్తిని పెంచాలని కోరారు. ప్రస్తుతం విద్య, వైద్యం భారంగా మారాయని, ఇంజినీరింగ్ , మెడికల్ రంగాలు తప్ప మరో రంగాన్ని ఎంచుకునే పరిస్థితి లేదన్నారు. కష్టపడి చదవితేనే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని, కలెక్టర్ ముత్యాలరాజే దీనికి ఉదాహరణ అని చెప్పారు. భవిష్యత్తులోనైనా ప్రజలకు భారం లేని విద్యా విధానం రావాలని కాంక్షించారు. ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం, మేయర్ అబ్దుల్ అజీజ్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, రాష్ట్ర మత్స్యశాఖ మార్కెటింగ్ చైర్మన్ కొండూరు పాల్‌శెట్టి, ఆర్జేడీ శ్రీనివాసులురెడ్డి, డీఈఓ శామ్యూల్, జిల్లా సైన్స్ అధికారి రాధారాణి, ప్రముఖ శాస్త్రవేత్త జగదీష్, తదితరులు పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న జెడ్పీ చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి, చిత్రంలో ఎమ్మెల్యే అనిల్, కలెక్టర్ ముత్యాలరాజు, తదితరులు



సైన్స్‌ఫెయిర్ ప్రారంభ సందర్భంగా విద్యార్థుల నృత్య ప్రదర్శన

- జెడ్పీ చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి
- రాష్ట్రస్థాయి సైన్స్‌ఫెయిర్ ప్రారంభం

184 నమూనాల ప్రదర్శన

సభ అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సైన్స్ ప్రదర్శనలను ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. సుస్థిరాభివృద్ధికి ఆవిష్కరణలు అనే ప్రధాన అంశానికి అనుగుణంగా ఆరు ఉప అంశాలు ఆరోగ్యం – స్వస్థత, వనరుల నిర్వహణ – ఆహార భద్రత, వ్యర్థాల నిర్వహణ – జలసంరక్షణ, రవాణా – సమాచార రంగం, డిజిటల్ – సాంకేతిక పరిష్కారాలు, గణిత నమూనాలను ప్రదర్శించారు. 11 జిల్లాల నుంచి 184 ఎగ్జిబిట్స్, 184 మంది ఉపాధ్యాయులు, 190 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

డుమ్మా కొట్టిన మంత్రులు

తొలిసారిగా నెల్లూరులో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సైన్స్‌ఫెయిర్‌కు మంత్రులు పొంగూరు నారాయణ, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి గైర్హాజరయ్యారు. సైన్స్ ఫెయిర్‌కు విద్యాశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావుతో పాటు జిల్లా మంత్రులు హాజరవుతారని కొద్ది రోజులుగా విద్యాశాఖ అధికారులు ప్రచారం నిర్వహించారు. అయితే జిల్లాలో ఉండి కూడా కార్యక్రమానికి మంత్రులు హాజరు కాకపోవడంపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు.





బారులుదీరిన విద్యార్థులు







నమూనాలను ఆసక్తిగా పరిశీలిస్తున్న విద్యార్థులు

సోలార్ పవర్ స్టేషన్‌తో కాలుష్య నివారణ



తక్కువ ఖర్చుతో సోలార్ పవర్ చార్జింగ్ స్టేషన్‌ను ఏర్పాటు చేస్తే కాలుష్యం ఉండదు. ఇంటి అవసరాలన్నింటికీ తక్కువ విద్యుత్ ఖర్చుతో పని చేస్తుంది. వాహనాలను చార్జింగ్ చేస్తూ నడపవచ్చు. ప్రతి 20 కిలోమీటర్లకు ఒక చోట ప్రభుత్వమే సోలార్ పవర్ బ్యాంక్‌ను ఏర్పాటు చేస్తే వాహనదారులు తక్కువ ఖర్చుతో ఎంత దూరమైనా ప్రయాణం చేయవచ్చు.

– విద్యాసాగర్, సంతోష్, జెడ్పీ పాఠశాల, కైకరం, పశ్చిమగోదావరి

ఆటోమేటిక్ స్వయం శుభ్రత మూత్రశాల

విద్యుత్ శక్తి అవసరం లేకుండానే చిన్నపాటి నీటి ట్యాంక్ ఆటోమేటిక్‌గా అవసరమైన నీటిని పంప్ చేస్తూ మూత్రశాలను శుభ్రపర్చే యంత్రాన్ని తయారు చేశారు. స్వచ్ఛభారత్ లక్ష్యానికి అనుగుణంగా రూ పొందించారు. మూత్రశాలను వినియోగించి డోర్ వేసిన వెంటనే ఆటోమేటిక్‌గా శుభ్రమవుతుంది. ట్యాంక్‌లో డెటాల్‌ను ముందుగానే కలపడం ద్వారా యాంటీ బ్యాక్టీరియల్‌గా పనిచేస్తుంది.

– ధనుష్, కృష్ణ, కూనగారిపాళెం, సంతనూతలపాడు, ప్రకాశం జిల్లా



ఆకట్టుకున్న చిన్నారి శాస్త్రవేత్తలు

■ సైన్స్ ఎగ్జిబిషన్‌కు విశేష స్పందన

నెల్లూరు(అర్బన్): నగరంలోని సుబేదారుపేటలో గల సెయింట్ జాన్స్ పాఠశాలలో తొలిసారి నిర్వహించిన రాష్ట్రస్థాయి బాలల వైజ్ఞానిక, గణిత, పర్యావరణ ప్రదర్శన(సైన్స్ ఎగ్జిబిషన్)కు విశేష స్పందన లభించింది. విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలు మినహా మిగిలిన 11 జిల్లాలకు చెందిన విద్యార్థులు, ఉపాధ్యాయులు పలు శాస్త్ర, సాంకేతిక రంగాలకు సంబంధించిన అంశాలను ఇతివృత్తంగా తీసుకొని నమూనాలను ప్రదర్శించారు. వ్యక్తిగతంగా, గ్రూప్ స్థాయిలో, ఉపాధ్యాయుల స్థాయిలో సైన్స్ ప్రదర్శనలు జరిగాయి. జిల్లాలోని వివిధ పాఠశాలల నుంచి వచ్చిన వేలాది మంది విద్యార్థులు ప్రదర్శనలను తిలకించారు.

మహిళలకు రక్షణ



రోజురోజుకూ స్త్రీలపై వేధింపులు, లైంగిక దాడులు ఏదో మూల జరుగుతున్నాయి. వీటిని అరికట్టేందుకు విద్యార్థులు చైత్ర అనే పేరు గల పరికరాన్ని కనుగొన్నారు. ఇంటి నుంచి బయటకు వచ్చేటప్పుడు ఎవరైనా చేతికి గ్లౌజు వేసుకోవాలి. బ్యాగులో చిన్న విద్యుత్ పరికరం ఉంటుంది. ఎవరైనా మృగాళ్లు ఆ స్త్రీని వేధింపులకు గురిచేసినా.. లేదా తాకినా గ్లౌజుకు ఉన్న చిన్నపాటి స్విచ్‌ను ఆన్‌చేయాలి. వెంటనే వేధించేవారికి కరెంట్ షాక్ కొడుతుంది. స్వీయరక్షణ కోసం ఉపయోగపడే నమూనా ఆకట్టుకుంది **– చైత్ర, శ్రీవాణి, సీఆర్‌ఆర్ ఉన్నత పాఠశాల, కర్నూలు**

పొగమంచులో సైతం ఇబ్బందుల్లేకుండా నడపొచ్చు



కాలుష్యం అధికమైన ప్రస్తుత తరుణంలో.. దట్టమైన పొగమంచులో వాహనాలు నడుపుతూ అనేక మంది ప్రమాదాల బారిన పడుతున్నారు. కేవలం రూ.250 విలువ గల పరికరాన్ని తమ వాహనాలకు అమర్చుకోవడం వల్ల పొగమంచులో సైతం ఎలాంటి ఇబ్బంది లేకుండా నడిపి ప్రమాదాలను నివారించే పరికరాన్ని ప్రదర్శించారు. **– భవ్యశ్రీ, జెడ్పీ పాఠశాల, పీలేరు, చిత్తూరు జిల్లా**

మరో చోటికి చెట్ల తరలింపు



రోడ్ల విస్తరణ, ఇతర పనుల నేపథ్యంలో వందలేళ్ల చెట్లను విపరీతంగా నరికేస్తున్నారు. ఇలా ఇబ్బంది లేకుండా ఎంత పెద్ద చెట్లనైనా ఎక్స్‌కవేటర్‌తో తరలించే ప్రక్రియకు అవసరమైన సాంకేతిక పరికరాన్ని ప్రదర్శించారు. చెట్లను కొట్టేయకుండా మరో చోటికి తరలించి వాటిని అలాగే బతికే విధంగా చేయవచ్చు

– షాలెంరాజు, వెంకటేష్, అల్లూరు, ప్రకాశం జిల్లా

వంద శాతం రేషన్ సరుకులు ఇవ్వాలి

● నగర ఎమ్మెల్యే అనిల్‌కుమార్

నెల్లూరు(సెంట్రల్): నగరంలోని యలమవారిదిన్నె ప్రాంతంలోని అర్హులైన పేదలందరికీ వంద శాతం రేషన్ సరుకులు ఇవ్వాలని ఎమ్మెల్యే పీ అనిల్‌కుమార్ డిమాండ్ చేశారు. నగరంలోని 13వ డివిజన్ యలమవారిదిన్నె ప్రాంతంలోని 66వ నంబరు రేషన్ దుకాణాన్ని బుధవారం ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో కేవలం 40 శాతం రేషన్ సరుకులు మాత్రమే ఇస్తున్నారని తెలిపారు. మిగిలినవి పక్క ప్రాంతాలకు వెళ్లి తీసుకోవాలని చెబుతుండడంతో వృద్ధులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. గతంలో సంబంధిత ఏఎస్‌ఓను కలిసి అందరికీ రేషన్ సరుకులు ఇవ్వాలని కోరడం జరిగిందన్నారు. కానీ రేషన్ డీలర్ మాత్రం తమకు సరిగా సరుకులు ఇవ్వడం లేదని చెబుతున్నారన్నారు. క్రిస్మస్ సందర్భంగా క్రిస్మస్ కానుకలు ఇవ్వలేదని తమ దృష్టికి వచ్చిందన్నారు. సంక్రాంతి కానుక సరుకులు ఇవ్వకుండా రేషన్ షాపులు మూసి ఉండడం ఏమిటని ప్రశ్నించారు. అనంతరం ఎమ్మెల్యే ఫోన్‌లో జాయింట్ కలెక్టర్‌తో మాట్లాడగా స్పందించారు. అందరికీ సరుకులు ఇచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారు. నగరంలో గతంలో 33 వేల మంది పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్నారని, వారికి న్యాయం చేయకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ఉన్నవారికి తొలగించి కొత్తవారికి పింఛన్లను ఇచ్చామని గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. మంత్రి నారాయణ మధ్యతరగతి వారి రక్తంతో జీవించడం తప్ప వారిని పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. ఇప్పటికైనా మధ్యతరగతి వారికి అండగా నిలవాలని కోరారు. కార్పొరేటర్ ఊటుకూరు మాధవయ్య, నాయకులు నక్కా శ్రీనివాసులు, కొండారెడ్డి, తెలిమేటి రాజా, తదితరులు పాల్గొన్నారు.



రేషన్ లబ్ధిదారుల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్

పేదలకు వైద్యం అందకపోవడంలో తప్పెవరిది?

● రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

నెల్లూరు(సెంట్రల్): ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే పేదలకు సరైన వైద్యసేవలు అందించలేకపోవడం వైద్యశాఖకు అగౌరవమని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అన్నారు. ప్రజాబాటలో భాగంగా 96వ రోజైన బుధవారం ఆయన ఉమ్మారెడ్డిగుంట, పోలీస్‌కాలనీ, రెవెన్యూ కాలనీలో పర్యటించారు. మంగళవారం రాత్రి ఉమ్మారెడ్డిగుంట శ్రీకాకులం రైలు కట్టవీధిలోని లక్ష్మీనారాయణ ఇంట్లో బస చేసిన ఎమ్మెల్యే కోటంరెడ్డి ఉదయం ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో రోగులు ఎదుర్కొంటున్న సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి రావడంతో భోజన విరామ సమయంలో ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి అభివృద్ధి కమిటీ చైర్మన్ చాట్ల నరసింహారావుతో కలిసి వైద్యసేవల పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ నిరుపేదలకు సరైన వైద్యసేవలు ఎందుకు అందించడం లేదని ప్రశ్నించారు. ఇందుకు వైద్యశాల సూపరింటెండెంట్, చైర్మన్ మాట్లాడుతూ మెరుగైన వైద్యసేవలు అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రెండు కోట్ల మందిలో ఒక్కరికి వచ్చే ప్రోగేరియా రోగిని చూపించి సీఎం సహాయ నిధి నుంచి సాయం అందించాలని చాట్లను కోరారు. పేదలకు వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం వేలకోట్లు ఖర్చు చేస్తున్నా, నిరుపేదలకు వైద్యసేవలు అందడంలేదంటే తప్పెవరిదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో భీమినేని మురహరి, మస్తాన్‌రెడ్డి, కుమార్, రంగారెడ్డి, మోహన్, సతీష్, సురేంద్రరెడ్డి, అరవింద్, విజయ్, రమణారెడ్డి, రమణారెడ్డి, సుబ్బరాజు, కంచర్ల నారాయణ, రూపేష్, అభిమన్యు, సుజితా, సావిత్రమ్మ, సందీప్, చక్రవర్తి పాల్గొన్నారు.



ప్రభుత్వ ఆస్పత్రిలో రోగుల సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

రసమయ కావ్యగానం సుందరకాండ

నెల్లూరు(బృందావనం): మనసును మురిపించి మేనును మైమరిపించే రసమయ కావ్యగానం సుందరకాండమని ఆధ్యాత్మిక భాస్కర, వాగ్భూషణ కోట కృష్ణమూర్తి అన్నారు. ధనుర్మాసాన్ని పురస్కరించుకుని బాలాజీనగర్ పద్మావతినగర్‌లోని సాయిదర్బార్ అద్దాల మందిరంలో బుధవారం రామాయణంలోని సుందరకాండంపై ఆయన త్యాగరాజ కృతులు, రామదాసకీర్తనలు, కబీరుగీతాలను ఆలపిస్తూ ప్రవచించారు. తేనెలోని తియ్యదనం, వెన్నెల్లోని చల్లదనం కలబోసి వాల్మీకి మహర్షి ఆలపించిన రసమయ కావ్యగానం సుందరకాండమన్నారు. రాముడు సుందరుడు, రామకథ సుందరం, సీతమ్మ వసించిన వనం సుందరం, ఆమె రూపం సుందరం, హనుమంతుడు సుందరుడు, రామమంత్రం సుందరమేనన్నారు. సుందరకాండలో సీతమ్మ శీలప్రాభవం,రామచంద్రమూర్తి ఘన వైభవం, ఆంజనేయుని అసమాన పరాక్రమం, ప్రభువు రామచంద్రుడి కార్యంలో ప్రాణత్యాగానికైనా వెనుకాడని హనుమంతుడి వైభవం వెలుగొందిందని ప్రవచించారు. విషాన్ని అమృతంగా మార్చి, వికారాన్ని మనోహరంగా మార్చే జీవన సౌందర్యకాండం లోకానికి అమృతభాండమన్నారు.



సుందరకాండను ప్రవచిస్తున్న కోట కృష్ణమూర్తి

రోడ్డు భద్రతపై అవగాహన

నెల్లూరు(వేదాయపాళెం): జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా నగరంలోని ఆదిత్యానగర్‌లోని సాయిమిలీనియం హైస్కూల్‌లో బుధవారం రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నెల్లూరు సౌత్ ట్రాఫిక్ ఎస్సై అజయ్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పాఠ్యాంశాల్లో రోడ్డు భద్రత అంశాన్ని చేర్చడం వల్ల విద్యార్థుల్లో అవగాహన పెంపొందుతుందన్నారు. చెన్నై ఆస్పత్రి అధినేత ఎస్‌వీ రమేష్‌బాబు, స్కూలు ప్రిన్సిపల్ అజిత, కే మురళీమోహన్‌రాజు, తదితరులు పాల్గొన్నారు.

బోయ, వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చొద్దు

● ఎస్టీ కమిషన్ చైర్మన్ నందకుమార్‌కు వినతి

నెల్లూరు రూరల్: ఏపీలోని బోయ, వాల్మీకి తెగలను ఎస్టీ జాబితాలో చేర్చకుండా చూడాలని ఏపీ యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర కోర్ కమిటీ నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఢిల్లీలో జాతీయ ఎస్టీ కమిషన్ చైర్మన్ నందకుమార్ సాయికి బుధవారం వినతిపత్రం అందజేశారు. బోయ, వాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చాలని ఏపీ అసెంబ్లీలో చేసిన తీర్మాణాన్ని పరిగణలోకి తీసుకోవద్దని కోరారు. అలాగే సీపీఎం కేంద్ర కార్యదర్శి వర్గ సభ్యుడు శ్రీనివాసరావును కలిసి వినతిపత్రం అందజేశారు. ఏపీ యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర చైర్మన్ నిమ్మల దశరథరామయ్య, రాష్ట్ర అధ్యక్షుడు కుడుముల రామచంద్రయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కేసీ పెంచలయ్య, చేవూరు సుబ్బారావు, లక్ష్మీనారాయణ, చిరంజీవి, మురళి, తదితరులు పాల్గొన్నారు.



నందకుమార్‌కు వినతిపత్రం ఇస్తున్న యానాదుల సంఘం నేతలు

నల్లబ్యాడ్జీలతో విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల నిరసన



డీఈకి సమ్మె నోటీసు అందజేస్తున్న ఐక్య వేదిక నాయకులు

నెల్లూరు(వీఆర్సీసెంటర్): ఏపీ విద్యుత్ కాంట్రాక్ట్ కార్మిక ఐక్య వేదిక ఆధ్వర్యంలో తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కాంట్రాక్ట్ కార్మికులు బుధవారం నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. నగరంలోని విద్యుత్ భవన్‌లోని నగర డీఈ కార్యాలయం ఎదుట జరిగిన కార్యక్రమంలో ఐక్య వేదిక చైర్మన్ పీ కృష్ణ మాట్లాడారు. కాంట్రాక్టు కార్మికులకు సమాన పనికి సమాన వేతనం, రూ.20లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వడంతో పాటు ఉద్యోగభద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 27న సమ్మె బాట చేపడుతున్నామని తెలిపారు. కార్మికులందరూ సమ్మెకు సిద్ధంగా ఉండాలన్నారు. అనంతరం డీఈ సంజయ్‌కుమార్‌కు సమ్మె నోటీసు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సీహెచ్ పతంజలి, జీ హారతి, పీ రామయ్య, సీహెచ్ చందు, ప్రసాద్‌రావు, సుధాకర్‌రావు, హజరత్‌వలి , సుమన్ పాల్గొన్నారు.

ఆత్మీయ సదస్సును జయప్రదం చేయండి

ఏపీ విద్యుత్ కాంట్రాక్టు కార్మిక ఐక్య వేదిక ఆధ్వర్యంలో నగరంలోని టౌన్‌హాల్లో గురువారం జరిగే ఆత్మీయ సదస్సుకు విద్యుత్ కాంట్రాక్టు కార్మికులు తప్పనిసరిగా హాజరు కావాలని విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల ఐక్యవేదిక చైర్మన్ కృష్ణ కోరారు. ఈ సదస్సులో పోరాటాలకు సంబంధించిన భవిష్యత్తు ప్రణాళికను ప్రకటిస్తామన్నారు.

ఇష్టకామ్య మహాయాగంతో సకల సిద్ధి

నెల్లూరు(బృందావనం): మానవజీవనంలో ఎదురయ్యే పలు దోషాలు తొలగి సకల శుభాలు కలిగేందుకు శ్రీదత్తాత్రేయ మహామంత్ర ఇష్టకామ్య మహాయాగం నిర్వహిస్తున్నట్లు సుధాకర్ మహరాజ్ తెలిపారు. మైపాడురోడ్డు ప్రశాంతినగర్ సద్గురు నిలయంలో జరుగుతున్న అష్టోత్తర శతదిన దీక్షలో భాగంగా 22వ రోజైన బుధవారం విష్ణు సహస్రనామ సంపుటీకరణ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దత్తాత్రేయుడు సాక్షాత్తు బ్రహ్మ, విష్ణు, మహేశ్వర స్వరూపమన్నారు. సకల కోరికలు నెరవేరాలని త్రిమూర్తులను ఆరాధిస్తూ దత్తాత్రేయులవారిని గురువుగా సాక్షాత్కరించుకుని యాగం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు ఇష్టకామ్య మహాయాగంలో పాల్గొని సకల కోరికలు నెరవేర్చుకుని సుఖసంతోషాలతో జీవించాలని కోరారు.

కోస్టల్ వేస్ట్ మేనేజ్‌మెంట్ పరిశ్రమతో కాలుష్యం

నెల్లూరు(వేదాయపాళెం): నెల్లూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని రాపూరు మండలం బొజ్జనపల్లి వద్ద ఏర్పాటు చేయనున్న కోస్టల్ వేస్ట్ మేనేజ్‌మెంట్ పరిశ్రమతో కాలుష్యం అధికమయ్యే ప్రమాదం ఉందని, ప్రభుత్వం దృష్టి సారించి పరిశ్రమను మరోప్రాంతానికి తరలించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మిడతల రమేష్, రాపూరు మండలాధ్యక్షుడు గాలి అంకబాబు డిమాండ్ చేశారు. నెల్లూరు ఆర్డీఓ కార్యాలయం ఎదుట బుధవారం వారు విలేకరులతో మాట్లాడారు. ఇప్పటికే కంకర క్రషర్ల నుంచి వెలువడే కాలుష్యంతో నాలుగు గ్రామాల ప్రజలు కీళ్లు, ఊపితిత్తుల వ్యాధులతో బాధ పడుతున్నారని తెలిపారు. కోస్టల్ వేస్ట్ మేనేజ్‌మెంట్ పరిశ్రమను ఏర్పాటు చేస్తే జనజీవనానికి ముప్పు తలెత్తే అవకాశం ఉందన్నారు. జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేదన్నారు. ఈ నెల 5న అమరావతిలో సీఎం చంద్రబాబును కలిసి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం స్పందించకుంటే బీజేపీ ఆధ్వర్యంలో ప్రజలతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.

బహుజనులపై దాడులకు నిరసనగా ర్యాలీ



నెల్లూరు(దర్గామిట్ట): భీమ్‌కోరేగావ్ విజయోత్సవ ర్యాలీలో బహుజనులపై దాడులకు పాల్పడిన మతోన్మాద శక్తుల వైఖరిని నిరసిస్తూ నగరంలో బహుజన టీచర్స్ అసోసియేషన్, అంబేడ్కర్ స్టూడెంట్స్ అసోషియేన్, దళిత బహుజన సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం ర్యాలీ నిర్వహించారు. బహుజన టీచర్స్ అసోషియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లం వేణుగోపాల్ మాట్లాడుతూ దళితుల రక్షణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పటిష్టంగా చట్టాలను అమలు చేయాల్సిన అవసర ఉందన్నారు. దళితులపై దాడులు జరిగితే సహించబోమన్నారు.

'ఉమ్మెత్త'ను జంతువులు ఎందుకు తినవు?

పి. నీలకంఠయ్య
స్కూల్ అసిస్టెంట్,
జెడ్పీహెచ్ఎస్, కమ్మకంద్రిగ,
చిత్తూరు జిల్లా.

10th Class Special
బయాలజీ (తె.మీ.)


విసర్జన - వ్యర్థాల తొలగింపు వ్యవస్థ

సజీవుల మనుగడకు, వివిధ జీవక్రియల నిర్వహణకు శక్తి అవసరం. జీవులన్నీ జీవక్రియల నిర్వహణలో వివిధ రకాల పదార్థాలను ఉపయోగిస్తాయి. ఫలితంగా అనేక రకాల పదార్థాలు ఉత్పన్నమవుతాయి. వీటిలో హాని చేసే పదార్థాలను విసర్జించి, కొన్నింటిని వేరే రూపంలోకి మార్చుకుని నిల్వచేసుకుంటాయి. విసర్జన.. సజీవుల్లో జరిగే ఒక జీవక్రియ.

మన శరీరంలో ఉత్పన్నమయ్యే కార్బన్ డై ఆక్సైడ్, నత్రజని సంబంధిత వ్యర్థాలైన అమ్మోనియా, యూరియా, యూరికామ్లం, పైత్యరస వర్ణకాలు, అదనపు లవణాలు ఉంటాయి. కాబట్టి వీటిని శరీరం బయటికి విసర్జించాలి.

మానవ విసర్జక వ్యవస్థ

మానవుడిలో ఒక జత మూత్రపిండాలు, మూత్ర నాళాలు, మూత్రాశయం ఉంటాయి. మూత్రపిండం చిక్కుడుగింజ ఆకారంలో, ముదురు ఎరుపు రంగులో ఉంటుంది. ఉదర కుహరంలో పృష్ఠశరీర కుడ్యానికి మూత్రపిండాలు అతుక్కుని వెన్నెముకకు ఇరువైపులా అమరి ఉంటాయి.



విసర్జన వ్యవస్థ


మూత్రపిండంలో పుటాకారంగా ఉన్న లోపలితలం మధ్యలోని పల్లాన్ని 'హైలస్' అంటారు. దీనిద్వారా వృక్కధమని మూత్రపిండంలోకి, వృక్కసిర మూత్రనాళం వెలుపలికి వస్తాయి. అంతర్నిర్మాణంలో ముదురు గోధుమ వర్ణంలో ఉన్న వెలుపలి భాగాన్ని 'వల్కలం'అని, లేత గోధుమ వర్ణంలో ఉన్న లోపలి భాగాన్ని 'దవ్వ' అని అంటారు. ప్రతీ మూత్రపిండంలో 1మిలియన్ కంటే ఎక్కువ నెఫ్రాన్‌లు ఉంటాయి.

ప్రతి నెఫ్రాన్‌లోనూ మాల్ఫీజియన్ దేహం, వృక్కనాళిక ఉంటాయి. మాల్ఫీజియన్ దేహంలో రక్తకేశనాళికలు గుచ్ఛంలా ఏర్పడి ఉంటాయి. దీన్ని 'గ్లామెరులస్' అంటారు. గ్లామెరులస్‌లో అభివాహి ధమనిక వ్యాసం.. అపవాహిధమనిక వ్యాసం కంటే ఎక్కువగా ఉంటాయి. దీంతో గుచ్ఛంలో పీడనం పెరిగి దానిలోని పదార్థాలు వడపోతకు గురవుతాయి. వృక్కనాళికలో సమీపస్థ సంవళితనాళం, హెన్లీశిక్యం, దూరస్థ సంవళిత నాళాలు ఉంటాయి. వృక్కనాళిక సంగ్రహణ నాళం ద్వారా చివరికి ద్రోణిలోకి తెరుచుకుంటుంది.

మూత్రం ఏర్పడే విధానం

మూత్రాశయంలో 700-800 మి.లీ. మూత్రం నిల్వ ఉంటుంది. మానవుడు రోజుకు సుమారు 1.6-1.8 లీటర్ల మూత్రాన్ని విసర్జిస్తాడు.

మూత్రం లేత పసుపురంగు ద్రవం. రక్తంలోని



మూత్రం తయారీ విధానం

హిమోగ్లోబిన్ విచ్ఛిన్నమైనప్పుడు ఏర్పడే యూరోక్రోమ్ అనే పదార్థం ఈ రంగుకు కారణం. అదే విధంగా మూత్రంలో 96శాతం నీరు, 2.5శాతం కర్బన పదార్థాలు (యూరియా, యూరిక్ ఆమ్లం, క్రియాటిన్ మొదలైనవి) ఉంటాయి.

మూత్రపిండాలు పనిచేయకపోవడం

వివిధ కారణాల వల్ల మూత్రపిండాలు పనిచేయడం ఆగిపోతే శరీరంలో నీరు, వ్యర్థ పదార్థాలు నిండిపోతాయి. ఈ దశను 'యురేమియ' అంటారు. ఫలితంగా కాళ్లు, చేతులు ఉబ్బుతాయి. దీనికి పరిష్కారంగా డయాలసిస్ యంత్రంతో రక్తాన్ని వడకడతారు. దీన్నే 'హిమోడయాలసిస్' అని అంటారు. ఈ సమస్య దీర్ఘకాలిక పరిష్కారం కోసం మూత్రపిండ మార్పిడి చేస్తారు. దాతల నుంచి అవయవాలను సేకరించి అమరుస్తారు. మానవుడిలో ఊపిరితిత్తులు, చర్మం, కాలేయం అనుబంధ విసర్జకాంగాలు.

మొక్కలు కూడా విసర్జనను జరుపుకొంటాయి. వీటిలో ప్రత్యేకమైన అవయవాలు లేవు. వ్యర్థాలు ఏర్పడే ప్రక్రియ మొక్కల్లో చాలా నెమ్మదిగా జరుగుతుంది. బాష్పోత్సేకం, బిందుస్రావం వ్యర్థాలను పండ్లల్లో రాఫైడ్‌లుగా నిల్వ చేసి మొక్కలు బయటికి పంపుతాయి. పిండిపదార్థాలు, ప్రొటీన్‌లు, కొవ్వులు అనేవి ప్రాథమిక జీవక్రియోత్పన్నాలు. ఆల్కలాయిడ్‌లు, టానిన్‌లు, రెసిన్‌లు, జిగురులు, లేటెక్స్ మొదలైనవి ద్వితీయ జీవక్రియోత్పన్నాలు. ఇవి ఆర్థిక ప్రాధాన్యం కలవి.

గుర్తుంచుకోవాల్సిన అంశాలు

1. మూత్రపిండ అంతర్నిర్మాణం
2. నెఫ్రాన్ నిర్మాణం
3. మూత్రం ఏర్పడే విధానం
4. హిమోడయాలసిస్
5. వివిధ జీవుల్లో విసర్జక వ్యవస్థ
6. ఆల్కలాయిడ్‌లు
7. మూత్రపిండం అధ్యయనం-ప్రయోగశాల కృత్యం

ముఖ్య ప్రశ్నలు-జవాబులు

1. మొక్కల్లో తయారయ్యే పదార్థాలను ప్రాథమిక జీవక్రియోత్పన్నాలు, ద్వితీయ జీవక్రియోత్పన్నాలుగా వర్గీకరిస్తారు. ఈ రెండింటికీ ఒక్కో ఉదాహరణ రాయండి.

జ. **ప్రాథమిక జీవక్రియోత్పన్నాలు.**
ఉదా: పిండిపదార్థాలు, మాంసకృత్తులు, కొవ్వులు.
ద్వితీయ జీవక్రియోత్పన్నాలు:
ఉదా: ఆల్కలాయిడ్‌లు, రెసిన్‌లు, టానిన్‌లు, జిగుర్లు, లేటెక్స్.

2. జంతువుల నుంచి రక్షించుకోవడానికి మొక్కలు అనుసరించే విధానాలను మీ గ్రామంలో ఉన్న రెండు మొక్కలను ఉదాహరణగా తీసుకుని వివరించండి.

జ. **ఉమ్మెత్త:** ఈ మొక్కలో 'స్కోపాలమైన్' అనే ఆల్కలాయిడ్ విషపూరితంగా ఉండటం వల్ల వీటిని జంతువులు తినవు.

అత్తిపత్తి: తాకిన వెంటనే ఇవి ముడుచుకుంటాయి. తమనుతాము రక్షించుకుంటాయి.

3. మానవ శరీరంలో మూత్రపిండం ఒక ముఖ్యమైన విసర్జకావయవం. మానవుడిలో విసర్జన క్రియను అదనపు విధిగా నిర్వహించే అవయవాలు, అవి విసర్జించే పదార్థాల పేర్లు రాయండి.

జ. **అనుబంధ విసర్జకావయవాలు**
i) **ఊపిరితిత్తులు:** CO_2, నీటి ఆవిరి
ii) **చర్మం:** లవణాలు అధికంగా ఉన్న నీటిని చెమట రూపంలో విసర్జిస్తుంది
iii) **కాలేయం:** యూరోక్రోమ్, పైత్యరస వ్యర్థాలు
iv) **పెద్దపేగు:** కాల్షియం, మెగ్నీషియం, ఐరన్ లవణాలు

4. మూత్రపిండాన్ని విచ్ఛిన్నం చేసి, అందులోని భాగాలను మీరు పరిశీలించారు కదా, అయితే ఈ ప్రయోగం ఎలా నిర్వహించాలో వివరించండి.

జ. మూత్రపిండం బాహ్య, అంతర లక్షణాలను తెలుసుకోవడానికి మూత్రపిండాన్ని విచ్ఛిన్నం చేసి కింది విధంగా పరిశీలించాను.


కావాల్సిన పదార్థాలు: మాంసం కొట్టులో సేకరించిన మేక లేదా గొర్రె మూత్రపిండం లేదా మూత్రపిండ త్రీడీ నమూనా, పదునైన బ్లేడ్, ట్రే, నీరు.


మూత్రపిండం నిలువుకోత

పరిశీలనా విధానం:
i) మేక లేదా గొర్రె మూత్రపిండాన్ని సేకరించి, రక్తమంతా పోయేలా నీటితో శుభ్రంగా కడిగాను.
ii) పూర్తిగా ఆరిన తర్వాత దాన్ని ఒక ట్రేలో ఉంచి జాగ్రత్తగా పరిశీలించి, నోట్‌బుక్‌లో పరిశీలనలు నమోదు చేశాను.
iii) ఒక పదునైన బ్లేడు లేదా స్కాల్‌పెల్ సాయంతో మూత్రపిండాన్ని నిలువుగా కట్ చేసి, అంతర్గత నిర్మాణాన్ని పరిశీలించాను.

ఫలితాలు:
i) మూత్రపిండాలు చిక్కుడుగింజ ఆకారంలో ఉన్నాయి.
ii) ముదురు ఎరుపు రంగులో ఉన్నాయి.
iii) మూత్రపిండంపై గ్రంథుల్లాంటి నిర్మాణాలు అతుక్కుని ఉన్నాయి.
iv) హైలస్ ద్వారా వృక్కధమని లోనికి ప్రవేశిస్తుంది. వృక్కసిర, మూత్రనాళం వెలుపలికి వస్తాయి.

5. విసర్జక వ్యవస్థలో నిర్మాణాత్మక, క్రియాత్మక ప్రమాణమని దేన్ని పేర్కొంటారు. దాని బొమ్మ గీసి భాగాలు గుర్తించండి. అభివాహి ధమనిక వ్యాసం, అపవాహి ధమనిక వ్యాసం కంటే ఎక్కువ ఉండటానికి కారణం ఏమిటి?



నెఫ్రాన్ నిర్మాణం

జ. విసర్జక వ్యవస్థలో నెఫ్రాన్‌ను నిర్మాణాత్మక, క్రియాత్మక ప్రమాణం అంటారు. అభివాహి ధమనిక వ్యాసం, అపవాహి ధమనిక వ్యాసం కంటే ఎక్కువ ఉండటానికి కారణం గ్లామెరులస్‌లో పీడనం పెరిగి, దానిలోని పదార్థాలు వడపోతకు గురవుతాయి.

6. కింది చిత్రాల్లో ఉన్న జీవుల్లోని విసర్జక వ్యవస్థలను పట్టిక రూపంలో రాయండి


A


B


C


D

జ.

జీవిపేరు / వర్గం	విసర్జక వ్యవస్థ
ప్రోటోజోవా	కణం ఉపరితలం నుంచి వ్యాపనం ద్వారా
అనెలిడా	నెఫ్రీడియా
ఆర్థ్రోపోడ	హరిత గ్రంథులు, మాల్ఫీజియన్ నాళికలు
మానవుడు	మూత్రపిండాలు

How is the girl related to the boy?

BLOOD RELATIONS

In this chapter a relationship between two persons is to be established based on a single statement or relationship within the whole family based on a group of statements.

First let us look at the relations:

» Father's or mother's son: Brother
» Father's or mother's daughter: Sister
» Father's or mother's father: Grandfather
» Father's or mother's mother: Grandmother
» Father's or mother's brother: Uncle
» Father's or mother's sister: Aunt
» Uncle's or aunt's son or daughter: Cousin
» Brother's or sister's son: Nephew
» Brother's or sister's daughter: Niece
» Brother's wife: Sister-in-law
» Sister's husband: Brother-in-law
» Son's or daughter's son: Grandson
» Son's or daughter's daughter: Granddaughter
» Son's wife: Daughter-in-law
» Daughter's husband: Son-in-law

Family Tree:

The relations among the members of a family can be represented in a family tree. The following method is used to represent the relations.

1) A male member is represented by a (+) sign and a female is represented by a (–) sign.
2) A parent-child relationship is denoted by a vertical or diagonal line where parent is at the top and child is at the bottom.

Parent | (or) | Parent
Child | | Child

3) A wife and husband relation is denoted by a double arrow between them. (husband ⇔ wife)
4) A sibling relation (brother - brother / brother - sister / sister - sister) relation is represented by a horizontal line between them. (brother —— sister)
5) If data is insufficient to draw a conclusion, then it is denoted by a question mark (?).

MODEL PROBLEMS

1. Introducing a girl, a boy says, "She is the daughter of my father's only brother-in-law". How is the girl related to the boy?
1) Sister-in-law
2) Granddaughter
3) Cousin 4) Daughter
5) None of these

2. Pointing to Sam in a photograph Samridhi said, "His brother's father is the only son of my grandfather." How is Samridhi related to the Sam in the photograph?
A) Mother B) Aunt
C) Sister D) Daughter
1) D 2) B 3) A
4) C 5) None of these





3. Rahul said, "The boy in that picture is the brother of the daughter of my paternal grand- father's only son". How is the boy in the picture related to Rahul?
1) Cousin 2) Father
3) Nephew 4) Brother
5) None of these

4. Pointing to the photograph of a woman, Rohit said, "The woman in the photograph is the mother of the only daughter-in-law of my mother." How is the woman related to Rohit?
1) Aunt 2) Wife
3) Daughter 4) Mother-in-law
5) Daughter-in-law

Directions (5-6): Study the following information carefully and answer the questions given below:

U is the sister of S. S is the son of Y. Y is the only child of D. D is married to X. D is the sister of P.

5. If T is the daughter-in-law of X, how T is related to S?
1) Father 2) Sister
3) Mother 4) Cousin
5) Cannot be determined

6. How is D related to U?
1) Cannot be determined
2) Grandfather 3) Uncle
4) Grandmother 5) Aunt

Directions (7-11): Study the following information carefully and answer the questions given below:

Seven people - P, Q, R, S, T, U and V - are related to each other in some or the other way. Each person is different age, but not necessarily in the same order.

(Note : It is assumed that the husband is older than the wife.)

T is older than V but younger than U. P is the mother of Q. R is the sister-in-law of P. R is unmarried. T is the daughter-in-law of S. S is the eldest member of the family. U is the father of only R and V. U does not have any sibling. V does not have any son. R is older than V. The third eldest member of the family is 54 years old. The youngest member of the family is 4 years old.

7. If in the given arrangement, Q + V = 31, then what is the possible age of R?
1) 27 2) 56 3) 23
4) 59 5) 30

8. If P is 24 years old, what will be the sum of ages of P and T?
1) 28 2) 78 3) 64
4) 49 5) 75

9. How is T related to Q?
1) Grandmother 2) Granddaughter
3) Aunt 4) Mother-in-law
5) Mother

10. If M is married to S, then how is S related to R?
1) Grandmother 2) Granddaughter
3) Grandfather 4) Uncle
5) Cannot be determined

11. Who amongst the following is/are younger than V?
1) Both P and U
2) Only Q 3) Only P
4) Both P and Q 5) No one

Prepared By:
N. Nagireddy, ***Subject Expert***

Key & Explanation

1) My father's only brother-in-law ⇒ My only uncle
∴ Daughter of ***my father's only brother-in-law*** ⇒ daughter of ***my only uncle***
Daughter of my only uncle ⇒ My cousin
Therefore the boy says the girl is his cousin. ***Ans:*** 3

2) His brother's father ⇒ his father
Only son of my grandfather ⇒ my father
∴ "His brother's father is the ***only son of my grandfather***" ⇒ "His father is ***my father***"
⇒ Both Sam and Samridhi have same father.
∴ Sam and Samridhi are siblings in which Sam is male and Samridhi is female.
⇒ Samridhi is Sam's sister.
Ans: 4


3) My paternal grandfather's only son ⇒ my father
Daughter of ***my paternal grandfather's only son*** ⇒ daughter of ***my father***
∴ Daughter of my father ⇒ My sister
Brother of my sister ⇒ My brother ***Ans:*** 4

4) Only daughter-in-law of my mother ⇒ My wife (∵ statement is given by a male)
∴ Mother of **only daughter-in-law of my mother** ⇒ Mother of **my wife**
Mother of my wife ⇒ My mother-in-law
∴ The woman in photograph is Rohit's mother-in-law.
Ans: 4


(5-6):
U is the sister of S ⇒ U — S
S is the son of Y ⇒




∴ U is the daughter of Y ⇒



Y is the only child of D and D is married to X ⇒




D is the sister of P ⇒ D — P
∴ X is a male
Now combining the relations




5) If 'T' is daughter-in-law of X, then 'T' should be the wife of Y and hence the mother of S.
Ans: 3

6) 'D' is the mother of parent of 'U'. Therefore D is the grandmother of U. ***Ans:*** 4


(7-11):
T is older than V but younger than U
⇒ T > V and U > T
∴ U > T > V
P is mother of Q and R is sister-in-law of P.




⇒ P, R > Q
T is the daughter-in-law of S and S is eldest member of family.



U is the father of only R and V. Therefore V got married to P.



U doesn't have any sibling means U should get married to T.



R is older than V
⇒ S > U > T > R > V > P > Q
∴ T = 54 Q = 4

7) If Q + V = 31 ⇒ V = 31 – 4 = 27
S > R > V
⇒ 54 > R > 27
The possible value of 'R' from the options is 30 ***Ans:*** 5

8) T = 54 P = 24
∴ P + T = 78
Ans: 2


9) T is the grandmother of Q.
Ans: 1

10) If M is married to S, S is the husband (As S is eldest in the family) and M is the wife. Hence S is the grandfather of R
Ans: 3

11) Both P and Q are younger than V
Ans: 4

నాన్నా చెప్పవా

మనిషి కన్నా జీర్ణ వ్యవస్థ పొడవుగా ఎందుకుంటుంది?




చిన్న చిన్న పురుగులు, వాన పాముల్లాంటి జీవుల జీర్ణవ్యవస్థకు సంబంధించిన నాళాలు నోటి నుంచి పాయువు దాకా, దాదాపుగా ఆ జీవులంత పొడవుంటాయి. కాని పెద్ద పెద్ద జీవుల్లో మాత్రం వాటి జీర్ణవ్యవస్థ వాటి శరీరపు పొదవుకన్నా ఎన్నో రెట్లు పొడవుగా గాని లేదా ఉపరితల వైశాల్యంలో చాలా విశాలంగా గాని ఉంటుంది. ఉదాహరణకు ఒక మనిషి పొడవు కన్నా 'అన్నవాహిక – కడుపు సంచి – చిన్న పేగులు– పెద్ద పేగుల' తో కూడిన అతని జీర్ణవ్యవస్థ 10–12 రెట్లు ఎక్కువ పొడవుగా వుంటుంది. దాని పొడవు సుమారు 10 మీటర్లకు పైగానే వుంటుంది. ఎందుకు ఇలా ఉంటుందో స్పష్టంగా అర్థం కావాలంటే ముందుగా ఒక చిన్న పురుగు మనిషంత పెద్దగా మారినట్లుగా ఊహించుకోవలసి వుంటుంది.


10 సెం.మీ.ల పొడవుండే వాన పాము 20 రెట్లు పెద్దగా మారిందనుకుందాం (మనిషంత పొడవుగా). ఇలా జరిగినప్పుడు దాని పొడవు, వెడల్పు, మందం అన్నీ మారతాయి. అప్పుడు దాని బరువు మునపటి బరువుకన్నా 80,000 రెట్లు (10X20X20X20) పెరుగుతుంది. బరువుతో సమానంగా దానిలోని జీవకణాల సం ఖ్య, వాటి అవసరాలు కూడా పెరుగుతాయి.

10 సెం.మీ.ల వానపాముని 20 రెట్లు పెద్దగా చేసినప్పుడు దాని జీర్ణ నాళం 200 సెం.మీ. (10X20) పొడవవుతుంది. ఆ జీర్ణనాళపు మందం కూడా పెరిగి అది 200 రెట్లు పెద్దగా (10X20) అవుతుంది. అయితే పెరిగే ఈ మందం వల్ల ఎలాంటి ప్రత్యేక ప్రయోజనమూ చేకూరదు. మొత్తానికి వానపాములోని జీవకణాల సంఖ్య 80,000 రెట్లు పెరిగితే, దాని జీర్ణనాళం మాత్రం పొడవులో 20 రెట్లు, ఉపరితల వైశాల్యంలో 4000 రెట్లు పెద్దగా మారుతుంది. అయితే శరీరంలోని జీవకణాల సంఖ్యతో పోల్చినప్పుడు జీర్ణనాళపు ఈ ఉపరితల వైశాల్యం ఏ మాత్రం సరిపోదు. అంత కన్నా 10–15 రెట్లకు పైగా వైశాల్యం కావలసి వుంటుంది. సరిగ్గా ఈ కారణం వల్లనే మనిషి జీర్ణాశయం అతని కన్నా చాలా రెట్లు పెద్దగా వుంటుంది.

అంకెలు కలపండి రంగులు వేయండి




పూరించండి



కుడివైపున కొన్ని బ్రాకెట్స్, వాటి కింద కొన్ని బొమ్మలున్నాయి. ప్రతి బొమ్మ ఇంగ్లీష్ పదం మొదటి అక్షరంతో పజిల్‌ను పూర్తిచేయండి. పూర్తయ్యాక వచ్చే పదం మనకు ఎడమవైపున కనిపించే బొమ్మ ఇంగ్లీష్ పదం అవుతుంది. ట్రై చేయండి చూద్దాం!

ఎడమవైపున ఉన్న బొమ్మను చూస్తూ కుడివైపున బొమ్మ గీయండి



F	S	K	A	T	I	N	G	H	O	C	K	E	Y	V
V	U	S	B	J	T	M	P	W	O	L	P	T	D	W
P	T	N	P	B	O	O	T	S	F	Y	S	A	L	T
S	N	O	W	M	A	N	Y	C	C	S	T	O	R	M
E	F	W	T	Z	L	S	E	I	R	R	U	L	F	S
S	F	M	L	E	E	L	Y	E	O	Y	Y	D	N	E
E	O	O	M	E	M	I	A	U	M	A	V	O	I	R
K	G	B	S	W	O	P	S	B	L	F	W	G	H	U
A	N	I	H	V	B	P	A	P	W	B	M	N	S	T
L	I	L	O	B	B	E	N	N	L	O	L	I	K	P
F	D	E	V	D	U	R	D	O	Q	U	N	H	I	L
X	I	N	E	D	B	Y	W	W	X	J	P	S	I	U
Z	L	K	L	N	I	E	L	D	T	L	D	I	N	C
F	S	V	V	L	R	K	T	F	I	R	D	F	G	S
T	S	C	R	A	P	E	R	J	W	W	H	I	T	E

BOOTS, DRIFT, FISHING, FLAKES, FLURRIES, FUN, HOCKEY, ICY, PLAY, PLOW, SALT, SAND, SCRAPER, SCULPTURE, SHOVEL, SKATING, SKIING, SLIDING, SLIPPERY, SNOWBALL, SNOWBLOWER, SNOWMAN, SNOWMOBILE, STORM, WHITE


పైన కొన్ని పదాలు ఉన్నాయి. పక్కన ఉన్న పజిల్‌లో ఆ పదాలు ఎక్కడున్నాయో కనిపెట్టండి చూద్దాం!






ఈ రెండు బొమ్మల మధ్య 8 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.

దారి కనుక్కోండి





ఈ బాతుపిల్ల అసలు నీడ ఏదో కనిపెట్టండి చూద్దాం!

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు | గురువారం | జనవరి | 4 | 2018 సాక్షి

ప్రీ క్వార్టర్స్‌కు టెన్నిస్ పోటీలు



హోరాహోరీగా జరుగుతున్న టెన్నిస్ పోటీలు

కావలి: కావలిలో జరుగుతున్న డీఆర్ స్మారక విట్స్ జాతీయ టెన్నిస్ అండర్–16 పోటీలు బుధవారం జరిగిన పోటీలతో క్రీడాకారులు ప్రీ క్వార్టర్‌కు చేరుకున్నారు. 16 సింగిల్స్ మ్యాచ్‌లు, ఎనిమిది డబుల్స్ మ్యాచ్‌లు జరిగాయి. సింగిల్స్ విజేతలు సంజనశ్రీ బండారు (తెలంగాణ), కిరణ్‌రాణి (తమిళనాడు), సృజన రాయరల్స్ (తెలంగాణ), లక్ష్మీ సాహితిరెడ్డి (ఆంధ్రప్రదేశ్), జనహిత ఆశువు (ఆంధ్రప్రదేశ్), పావని పాటక్ (తెలంగాణ), స్మృతి వర్షిణ్ (తెలంగాణ), శశిధర్ కోలె (తెలంగాణ), భూపతి శక్తి వేల్ (తమిళనాడు), ఆదిత్య కుమారశ్యన్ (తమిళనాడు), అనిరుధ్‌కుమార్ (తమిళనాడు), అర్ణవ్ పటాంజి (కర్ణాటక), సన్మయ్ రాహుల్ గాంధీ (మధ్యప్రదేశ్), మోహిత్ బాండిరీ (గుజరాత్), అమాన్ దహియా (హర్యానా), శశిధర్ (తెలంగాణ). డబుల్స్ విజేతలు బండారు కుందనశ్రీ (తమిళనాడు), అదితి వెంకట కృష్ణన్ (తమిళనాడు)జట్టు, చంద్రకళ థెంటు (తమిళనాడు), సంజనా సిరిమల్లె (తెలంగాణ) జట్టు, భూపతి శక్తివేళ్ (తమిళనాడు), అనిరుధ్ రుమార్ (తమిళనాడు) జట్టు, లక్ష్మీ సాహితిరెడ్డి (ఆంధ్రప్రదేశ్), జ్ఞానిత ఆశవు (ఆంధ్రప్రదేశ్) జట్టు, సంస్కృతి దామెర (తెలంగాణ), స్మృతి భాషిణ్ (తెలంగాణ) జట్టు, అర్జున్ రత్నం (తమిళనాడు), ఆదిత్య కుమరేశన్ (తమిళనాడు) జట్టు, మహమ్మద్ ఫయాజ్ (మహారాష్ట్ర), సన్మయ్‌రాహుల్ గాంధీ (మహారాష్ట్ర) జట్టు, అర్ణవ్ పటాంజి (కర్ణాటక), పి.హితేష్ (తమిళనాడు) జట్లు క్వార్టర్ ఫైనల్స్‌కు చేరాయి.

పక్షుల పండగకు తరలిరండి

■ జేసీ ఇంతియాజ్



ఫ్లెమింగో ఫెస్టివల్ ర్యాలీ ప్రారంభించి పాల్గొన్న జేసీఇంతియాజ్

నెల్లూరు(పొగతోట): జిల్లాలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే పక్షుల పండగకు ప్రజలందరూ తరలివచ్చి విజయవంతం చేయాలని జేసీ ఏ. మహమ్మద్ ఇంతియాజ్ అన్నారు. బుధవారం వీఆర్సీ నుంచి నర్తకి సెంటర్ వరకు ఫ్లెమింగో ఫెస్టివల్ ర్యాలీని జేసీ, నగర మేయర్ అబ్దుల్‌అజీజ్ ప్రారంభించారు. జేసీ మాట్లాడుతూ ఈ నెల 7,8,9 తేదీల్లో సూళ్లూరుపేట ప్రధాన వేదిక ఫ్లెమింగో ఫెస్టివల్ కార్యక్రమాలు నిర్వహించనున్నామన్నారు. ఇతర దేశాల నుంచి వేల కిలో మీటర్లు ప్రయాణం చేసి సంతాన ఉత్పత్తికి ఫ్లెమింగో పక్షులు, పెలికాన్, గూడకొంగలు ఈ ఏడాది అధిక సంఖ్యలో రావడంతో ఆకర్షణీయ వాతావరణం నెలకొందన్నారు. సూళ్లూరుపేట, ఆటకానితిప్ప, నేలపట్టు, బీవీ పాళెంలో సందర్శకులను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక ఏర్పాట్లు చేశామని చెప్పారు. కవి సమ్మేళనాలు, ఆటల పోటీలు నిర్వహిస్తామన్నారు. ఈవెంట్ మేనేజ్‌మెంట్ కార్యక్రమాలు విబ్రి సంస్థకు అప్పగించామన్నారు. సూళ్లూరుపేట జూనియర్ కళాశాలలో సినిమా, టీవీ కళాకారుల కార్యక్రమాలు, తమన్ మ్యుజికల్ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో జేసీ–2 వి.వెంకటసుబ్బారెడ్డి, పర్యటక శాఖ ప్రాంతీయ సంచాలకులు జయప్రకాష్, జిల్లా పర్యాటక శాఖ అధికారి నాగభూషణం పాల్గొన్నారు.

పక్షుల పండగ ఆర్గనైజింగ్ కమిటీ ఖరారు

నాయుడుపేట: సూళ్లూరుపేటలో నిర్వహించే పక్షుల పండగ ఆర్గనైజింగ్ కమిటీని ఖరారు చేస్తూ జిల్లా కలెక్టర్ ముత్యాలరాజు ఆదేశాలు జారీ చేశారు. జీఓ 269లో మాజీ మంత్రి పరసా వెంకటరత్నయ్యను పక్షుల పండగ చైర్మన్, కమిటీ సభ్యులుగా మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, కొండేపాటి గంగాప్రసాద్, ఇసనాక హర్షవర్ధన్‌రెడ్డిలను నియమించారు. పక్షుల పండగ ఏర్పాట్లు పై గురువారం మధ్యాహ్నం 3 గంటలకు సూళ్లూరుపేటలో సమావేశం నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని ఆర్డీఓను, పర్యాటక శాఖాధికారులను కమిటీ కోరింది.

సీఎం పర్యటనకు ఏర్పాట్లపై సమీక్ష

■ జిల్లా కలెక్టర్ ఆర్. ముత్యాలరాజు



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఆర్. ముత్యాలరాజు

నెల్లూరు(పొగతోట): ఈ నెల 6వ తేదీ సీఎం చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనకు సంబంధించి అవసరమైన ఏర్పాట్లు సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్. ముత్యాలరాజు అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. సీఎం మధ్యాహ్నం 2 గంటలకు జిల్లాకు చేరుకుంటారన్నారు. సాయంత్రం 4.30 గంటల వరకు నెల్లూరు కోడూరుపాడులో నిర్వహించే జన్మభూమి మాఊరు కార్యక్రమాల్లో పాల్గొంటారన్నారు. హెలిప్యాడ్ వద్ద గంగిరెద్దులు, ఆటల పోటీలు, గొబ్బెమ్మలు, ముగ్గులు పోటీలు నిర్వహించాలని సూచించారు. జన్మభూమి కార్యక్రమాల్లో సింహపురి సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ నెల 5న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్‌కుమార్, 7న మంత్రి నారా లోకేష్, 8న కేఎస్ జవహర్‌రెడ్డి జిల్లాకు రానున్నారన్నారు. ఈ నెల 11 నుంచి 16వ తేదీ వరకు ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు జిల్లాలో పర్యటిస్తారన్నారు. మార్చి 16న సీఎం చంద్రబాబు జిల్లాలో మరో పర్యాయం పర్యటించనున్నారని తెలిపారు. పర్యటన నేపథ్యంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు, ప్రత్యేక నిఘా, బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎస్పీ పీహెచ్‌డీ రామకృష్ణ మాట్లాడుతూ జన్మభూమి మాఊరు గ్రామ సభ జరిగే స్థలంలో బారికేడ్లు పట్టిష్టంగా ఏర్పాటు చేయాలన్నారు. హెలిప్యాడు నుంచి సభ జరిగే ప్రాంత వరకు తుమ్మచెట్లు, పిచ్చిమొక్కలు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అంతకముందు కోడూరుపాడులో జన్మభూమి మాఊరు కార్యక్రమాలు ఏర్పాటు చేసే ప్రాంతాలను జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు పరిశీలించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఏ. మహమ్మద్ ఇంతియాజ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆర్డీఓలు, కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 10 నుంచి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్



క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్లు ఆవిష్కరిస్తున్న దృశ్యం

ముత్తుకూరు: భగవాన్ వెంకయ్యస్వామి జిల్లా స్థాయిలో 'హాంగ్‌కాంగ్ క్రికెట్ టోర్నమెంట్' నిర్వహిస్తున్నట్టు నిర్వాహకుడు దుంపల ఏడుకొండలు బుధవారం తెలిపారు. ఈపూరు వెంకనపాళెం చర్చి గ్రౌండ్, ముత్తుకూరు ఎమ్మార్వో ఆఫీస్ గ్రౌండ్‌లో ఈ పోటీలు జరుగుతాయన్నారు. టోర్నమెంట్‌కి సంబంధించిన పోస్టర్లను కృష్ణపట్నం సొసైటీ అధ్యక్షుడు దువ్వూరు విశ్వమోహన్‌రెడ్డి ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ రూ.850 ప్రవేశ రుసుముతో ఈ నెల 10వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు రూ.15వేలు, రూ.10 వేలు, రూ.5వేలుగా నిర్ణయించామన్నారు. ఇతర వివరాలకు 99598 39379 నెంబరులో సంప్రదించాలన్నారు.

చితికిపోయాం భయ్యా



'భయ్యా.. ఢిల్లీలో చదువుకుంటూ రంజాన్ సెలవులకు ఇంటి కొచ్చా. స్కూటర్‌లో వెళుతూ యాక్సిడెంట్ అయ్యింది. కొన్ని రోజులకు ఇన్‌ఫెక్షన్ అని రెండు కాళ్లపై ఉన్న చర్మం తీసేశారు. బెంగళూరులో ఇప్పటికే ఆస్పత్రులకు రూ.5 లక్షల వరకు ఖర్చు పెట్టేశాం. ఆరోగ్యశ్రీకార్డు చూపిస్తే పనిచేయదని చెప్పినారు. మా అమ్మానాన్న డబ్బులు ఖర్చుపెట్టి చూపించే పరిస్థితి లేదు. ఆదుకోండి..భయ్యా' అంటూ చింతపర్తికి చెందిన ఇర్ఫాన్‌ఖాన్ జననేతకు విన్నవించారు. – చిత్తూరు అర్బన్

డైరీ ఆవిష్కరణ



వైఎస్సార్ టీచర్స్ ఫెడరేషన్ డైరీని వాయల్పాడు మండలం బీద వాండ్లపల్లెలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆవిష్కరించారు. ప్రజా సంకల్పయాత్రలో భాగంగా అటువైపు పాదయాత్రగా వెళ్తున్న జగనన్నను టీచర్స్ ఫెడరేషన్ నాయకులు కలిశారు. డైరీ ఆవిష్కరించాలని కోరారు. అనంతరం హెల్త్‌కార్డ్, సీపీఎస్ విధానం వంటి పలు సమస్యలను జననేత దృష్టికి తీసుకొచ్చారు.

– సాక్షి, చిత్తూరు

ఇండ్లు, పింఛన్లు ఇవ్వలేదు సామీ



వాయల్పాడు మండలం యక్కవాండ్ల పల్లెకి చెందిన వృద్ధులు పాదయాత్రలో జగన్ మోహన్‌రెడ్డిని కలిశారు. అన్ని అర్హతలున్నా పింఛన్లు, ఇండ్లు ఇవ్వకుండా ప్రభుత్వం తమను వేధిస్తోందని ఫిర్యాదు చేశారు. పేదలందరికీ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు. – సాక్షి, చిత్తూరు

'ఆయుష్షు' పోయండి



'సారూ.. ఆయుష్షు వైద్య విభాగంలో స్వీపర్ కమ్ నర్సింగ్‌గా పనిచేస్తున్నాం. మా సెంటర్‌లో డాక్టర్ చనిపోతే ప్రభుత్వం ఆ పోస్టును భర్తీ చేయలేదు. పైగా డాక్టర్ లేనందున మీకింక పనిలేదని చెబుతా ఉండారు. నెలకు రూ.6,700 వేతనంతో పనిచేస్తా ఉండాం. రెండేళ్లుగా జీతాలు కూడా ఇవ్వలేదు' అంటూ ఎర్రావారిపాళెం ఆయుష్ డిస్పెన్సరీలో పనిచేస్తున్న గిరిబాబు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి విన్నవించారు. పీలేరు నియోజకవర్గం చింతపర్తి వద్ద ప్రజాసంకల్పయాత్రలో జననేతకు వినతిపత్రం అందచేశారు.

– చిత్తూరు అర్బన్

మా బతుకుల్లో వెలుగు లేదన్నా..



పలమనేరు: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి మరణంతో తమ బతుకుల్లో వెలుగు లేకుండా పోయిందని కలికిరి మండలంలోని పలువురు మైనారిటీలు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి విన్నవించారు. మైనారిటీల తరపున న్యామతుల్లా మాట్లాడుతూ గతంలో వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ముస్లింలకు న్యాయం జరిగిందన్నారు. నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించడంతో ఎన్నో పేద కుటుంబాలకు మేలుజరిగిందన్నారు. పిల్లలు ఉన్నత చదువులు చదువుకున్నారని తెలిపారు. ప్రస్తుతం ఓసీ జాబితాలో ఉండి ఆర్థికంగా కష్టాలు పడుతున్న పఠాన్, సయ్యద్, మొఘల్ కులాలను బీసీ–ఈ జాబితాలోకి చేరిస్తే తమ పిల్లలు బాగుపడుతారని విన్నవించారు.

Praja Sankalpa Yaatra

వినతులు వింటూ..



చింతపర్తిలో సమస్య చెబుతున్న అవ్వ..

• **జ'గ'నానందం!**



అభిమాన నేత కోసం ఎదురు చూస్తున్న చిన్నారులు

• **ప్రగతి సారథి నీవే**



మహిళా కండక్టర్ల సమస్యలు తెలుసుకుంటూ..

• **పోటెత్తిన అభిమానం**



పోటేకులవారిపల్లె వద్ద పార్టీ జెండా ఆవిష్కరణ..

• **రాఖీ బంధం**



• **ఆప్యాయ పలకరింత**



చింతపర్తిలో ఆప్యాయంగా పలకరిస్తూ..



అవ్వా బాగున్నావా..



భయ్యా..! ఇవీ మా సమస్యలు



అవ్వా..! మంచిరోజులొస్తాయ్..



చల్లంగుండు బేటా!



అన్నా..! హ్యాపీ న్యూ ఇయర్



జెండాచేతబట్టి గుర్రంపై యువత స్వాగతం

ప్రజా సంకల్ప యాత్ర

చిత్తూరు జిల్లా కలికిరిలో జరిగిన బహిరంగ సభ వేదికపైకి అభిమానుల మధ్య నుంచి వెళ్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



రైతు బతుకుల్లో... పాలు పొంగిస్తా!



మెరిసిన సంతోషం

నాలుగేళ్ల పాలన
నలిగిపోతున్న రైతన్న
అప్పుల కుప్పే తోడన్నా..
పాడి బతుకుకు దిక్కు లేదన్నా..
జిల్లాలో కర్షకుడి దీన స్థితి చూడన్నా..
అంటున్నా.. అన్నదాతకు వెన్నుదన్నుగా నిలుస్తానని..
శ్రమజీవుల ముఖంలో చిరునవ్వు చూస్తానని..
జననేత ఇచ్చిన భరోసా కొండంత ధైర్యాన్నిచ్చింది.

కలికిరి సమీపంలో రాజన్న బిడ్డకు అభివాదం చేస్తున్న స్థానికులు



చిత్తూరు జిల్లా పీలేరు నియోజకవర్గంలో బుధవారం సాగిన ప్రజాసంకల్ప యాత్రకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు.



ఉరిమిన ఉత్సాహం : చింతపర్తి వద్ద డప్పు కొడుతున్న యువత



గండబోయనపల్లె శివారులో పాదయాత్రగా వస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి